ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -218 | పేజీలు - 12 | వెల - 03/- | మంగళవారం 18 నవంబర్ 2025



సాదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

## 45 మంది మృత్యువాత

డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు

బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు

మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు

మక్కాకు వెళుతుండగా ప్రమాదం

# విషాద యాత్ర

**హైదరాబాద్,:నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. **మిగతాది 2లో...**



## రేపే అన్నదాత సుఖీభవ
# నిధులు జమ

### కడప జిల్లా కమలాపురంలో చంద్రబాబు అందచేత
### -అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల 19న రెండోవిడత అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. అదేరోజు కేంద్రం పిఎం కిసాన్ పథకం కింద రెండు వేలు విడుదల చేయనుంది. దీంతో రాష్ట్రం కూడా ఐదువేలు తమవంతుగా విడుదల చేయనుంది. ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను కేంద్రం విడుదల చేయనుంది.ఈ నెల 19న వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,**మిగతాది 2లో...**

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

### అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం
### ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు



**ఢాకా,:నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. **మిగతాది 2లో...**

## ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

### పాతాళంలో దాక్కున్నా పట్టుకుని శిక్షిస్తాం
### -హోంమంత్రి అమిత్ షా హెచ్చరిక

**న్యూఢిల్లీ,నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** ఢిల్లీ కారు పేలుడు నిందితులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. పాతాళంలో ఉన్నా వేటాడి పట్టుకొచ్చి మరీ కఠిన శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. సోమవారం హరియాణా లోని ఫరిదాబాద్‌లో జరిగిన నార్తరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీ పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. **మిగతాది 2లో...**




## స్పీకర్‌కు సుప్రీంకోర్టు
# కొత్త డెడ్‌లైన్

### మరో 4 వారాల గడువు

**పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ల విచారణ**

**ప్రక్రియ ప్రారంభించానని, సమయం కావాలని కోరిన స్పీకర్**

**ఇరుపక్షాల పిటిషన్లపై విచారణ 4 వారాలకు వాయిదా**



**న్యూఢిల్లీ,:నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు**మిగతాది 2లో...**

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరించడం లేదు

### ఎపి ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల




**అమరావతి, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో **మిగతాది 2లో...**

## 19న పుట్టపర్తికి ప్రధాని



**అమరావతి, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న పుట్టపర్తిలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. భక్తులకు ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల కోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమించింది. గోపాలకృష్ణ, గోవిందరావు, కల్యాణ్ చక్రవర్తికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది. అంతేకాకుండా సమీప జిల్లాలకు చెందిన జేసీ, 9 మంది డిప్యూటీ కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఐ బొమ్మ తో సినీ పరిశ్రమకు తీరని నష్టం

**రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు**

**బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ**

**పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి**

**3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు**

**కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు**



**హైదరాబాద్,:నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. **మిగతాది 2లో...**

## పంచాయతీలకే ఎన్నికలు...!

**కోర్టు తీర్పు తర్వాతే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ ఎన్నికలు**

**పార్టీ తరఫున బీసీలకు 42 శాతం టిక్కెట్లు**

**డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్**

**ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం**

**ఉమ్రా యాత్రికుల మృతికి క్యాబినెట్ సంతాపం**

**మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం**

**గిగ్‌వర్కర్ల బిల్లుకూ ఆమోదం**

**కొత్త విద్యుత్కేంద్రాల ఏర్పాటుపై మరోసారి అధ్యయనం**



# విషాద యాత్ర

(మొదటి పేజి తరువాయి)

నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

**వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు



కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహాకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# పంచాయతీలకే ముందుగా ఎన్నికలు...!

హైదరాబాద్ **నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అయితే జెడ్‌పీటీసీ, ఎమ్‌పీటీసీ, ఎంపీపీ ఎన్నికలను బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు తర్వాతే చేపట్టాలని నిర్ణయించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించాలని పేర్కొంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదన మేరకు దాదాపు రూ.3వేల కోట్ల నిధులు రావల్సి ఉందనీ, 2026 మార్చి నాటికి ఆ నిధులు మురిగిపోతాయనీ, అందువల్లే మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

అయితే కాంగ్రెస్‌పార్టీ తరపున పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం టిక్కెట్లను బీసీలకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో మంత్రివర్గ సమావేశం జరిగింది. సౌదీ అరేబియాలో బస్సు ప్రమా దంలో మరణించిన బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షలు పరిహారం అందించాలనే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే మంత్రి అజహరుద్దీన్‌తో పాటు నాంపల్లి నియోజకవర్గం ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, మైనారిటీ విభాగానికి చెందిన ఒక ఉన్నఅధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని నిర్ణయించారు. చనిపోయినవారి మృతదేహాలను వారి మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు చేయాలనీ, బాధిత కుటుంబ సభ్యుల్లో ఒక్కో కుటుంబానికి ఇద్దరిని ప్రభుత్వ ఖర్చుతో సౌదీకి తీసుకెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 నిర్వహించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిలో రెండేండ్లలో ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను ఈ వేదిక ద్వారా వివరిస్తారు. అలాగే ఇదే వేదికపై నుంచి డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించేందుకూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్త విద్యుత్కేంద్రాల ఏర్పాటుపై మరోసారి అధ్యయనం చేయాలని క్యాబినెట్ సూచించింది.

**గిగ్ వర్కర్ల చట్టానికి ఆమోదం**

గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమం, భద్రత కోసం తెలంగాణ ప్లాట్‌ఫామ్ బేస్‌డ్ గిగ్ వర్కర్స్ రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ యాక్ట్ %-% 2025 బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్స్, ప్లాట్‌ఫాం బేస్డ్ వర్కర్స్‌కు ప్రయోజనం కలుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొబిలిటీ, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఈ కామర్స్, లాజిస్టిక్స్ ఇతర రంగాల్లో గిగ్ వర్కర్లు, ఇండ్లలో పనిచేసేవారు తమపేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. త్వరలోనే అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెట్టి చట్టరూపంలోకి తెస్తామన్నారు.

# స్పీకర్‌కు సుప్రీంకోర్టు కొత్త డెడ్‌లైన్

(మొదటి పేజి తరువాయి)

వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

# ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

(మొదటి పేజి తరువాయి)

దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని మూలాల నుంచి నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. 2025, నవంబర్ 11న భారీ పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకి అప్పగించింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏన్ఐఏ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పలువురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ కారు పేలుడుకు సంబంధించి సోమవారం మరో వ్యక్తిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. జమ్మూకాశ్మీర్‌కు చెందిన జాసిర్ బిలాల్ వాని అలియాస్ డానిష్?ను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ కారు బ్లాస్ట్ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో డానిష్‌కు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాంబ్ పేలుడు కోసం ఉమర్ నబీకి డానిష్ సాంకేతిక సహాయం అందించాడని.. డ్రోన్ల ద్వారా ఉగ్రవాద దాడులకు సహకరించాడని అధికారులు వెల్లడించారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరించడం లేదు

(మొదటి పేజి తరువాయి)

వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ఎ÷-లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

# ఐ బొమ్మ తో సినీ పరిశ్రమకు తీరని నష్టం

(మొదటి పేజి తరువాయి)

ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు.



ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

(మొదటి పేజి తరువాయి)

ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా

చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు.

# రేపే అన్నదాత సుఖీభవ నిధులు జమ

(మొదటి పేజి తరువాయి)

అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమచేయ నున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలుపై వ్యవసాయ శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలకు మంత్రి దిశానిర్దేశర చేశారు. అలాగే.. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్‌పీసీఏలో ఇన్ యాక్టివ్‌గా



ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయనున్నాయి.

--------------

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
మంగళవారం 18 నవంబర్ 2025

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 84 ఫిర్యాదులు %-% త్వరితగతిన పరిష్కారానికి ఎస్పీ ఆదేశాలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)**

కర్నూలు జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కొత్తపేటలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎస్పీ కి వివరించారు. మొత్తం 84 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే స్పందించి, చట్ట పరంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

వేదికకు వచ్చిన ప్రధాన ఫిర్యాదులు:

**ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసం**

జె ఎమ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో ?1 కోటి 42 లక్షల 24 వేల రూపాయలు ఇన్వెస్ట్ చేయించి, కొద్దికాలం లాభాలు చూపించి తర్వాత కాంటాక్ట్ నిలిపివేశారని కర్నూలు అశోక్ నగర్‌కు చెందిన యశ్వంత్ ఫిర్యాదు చేశారు.

**వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాల పేరుతో మోసం**

వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 10 మందిలో ప్రతి ఒక్కరి నుండి ?1.5 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఆదోని ప్రాంతానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు.





**పర్మనెంట్ ఉద్యోగం చూపించి డబ్బులు తీసుకున్న ఘటన**

ఇద్దరు వ్యక్తులు పర్మినెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ?5 లక్షలు తీసుకుని మోసం చేశారని కర్నూలు షరీన్‌నగర్‌కు చెందిన జగన్నాథం ఫిర్యాదు చేశారు.

**తల్లిదండ్రులపై వేధింపుల కేసు:** తన ఆరుగురు కుమారులు పెద్దలు చేయకుండా, అన్నం పెట్టక, వేధిస్తున్నారని సి. బెలగల్ మండలం, కోండాపురం గ్రామానికి చెందిన తిమ్మప్ప ఫిర్యాదు చేశారు.

**ప్లాటు విక్రయ పేరుతో మోసం:** 6 లక్షల 80 వేల రూపాయలకు ప్లాటు అమ్మి, అగ్రిమెంట్ చేసిన తర్వాత కనిపించకుండా పోయాడని ఎమ్మిగనూరు ప్రాంతానికి చెందిన షేక్ యూస్ఫ్ ఫిర్యాదు చేశారు.

**పొలం రహదారి వివాదంపై దాడి:** పొలం రస్తా వివాదంతో దాడి చేశారని ఆదోని మండలం దిబ్బనకల్లు గ్రామానికి చెందిన ఈరమ్మ ఫిర్యాదు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం సమగ్ర విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని హామీ ఇచ్చారు. సమస్యలను త్వరగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దిశా నిర్దేశాలు జారీ చేశారు.

# ప్రతి ప్రజా సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన అవసరం

### -కమిషనర్ విశ్వనాథ్

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 26 అర్జీలు స్వీకరణ - తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)** ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమయానుకూలంగా పరిష్కారం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీ నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య రంగాలకు సంబంధించిన వివిధ ప్రాంతాల ప్రజలు మొత్తం 26 అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించిన కమిషనర్, సంబంధిత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని శాఖాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, మేనేజర్ యన్. చిన్నరాముడు, ఇంచార్జి ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీసిపి వెంకటరమణ, ఆర్ఓ జునైద్, స్వర్ణలత, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఏఐవైఎఫ్ డిమాండ్**

**ఆర్‌టీఏ నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వినతి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్, ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఎటువంటి రవాణా శాఖ నిబంధనలు పాటించకుండా విద్యార్థులు, ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూరాష్ట్ర రవాణా శాఖ నిర్లక్ష్య వైఖరితో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు విచ్చలవిడిగా నిబంధనలు ఉల్లంఘిస్తూ తమ దందాను సాగిస్తున్నాయని విమర్శించారు. ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్ బస్సులు కనీస ఫిట్‌నెస్ లేకుండా, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడంతో పాటు అనుభవం లేని డ్రైవర్లతో వాహనాలు నడపడం విద్యార్థుల భద్రతను ప్రశ్నార్థకంగా మార్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్ బస్సుల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని, ఇలాంటి పరిస్థితులు ఏర్పడే ముందే అధికారులూ కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా పార్సిల్ %డ% కొరియర్ సేవలను నిర్వహిస్తూ, బస్సుల్లో ఏమి రవాణా అవుతుందనే విషయమే స్పష్టత లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రమాదాలు జరిగిన తర్వాత మాత్రమే అధికారులు హడావిడి చేస్తూ కేవలం నామమాత్రపు తనిఖీలు, కేసులు నమోదు చేయడం తప్ప అసలు సమస్య పరిష్కారానికి దోహదం చేసే చర్యలు తీసుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రవాణా శాఖ, ఆర్‌టీఏ అధికారులు మెలకువచెంది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులుపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలను సీజ్ చేసి, సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, ఈ అంశంలో నిద్రావస్థలో ఉన్న ఆర్‌టీఓ అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే, వారి నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి ఉంటుందని ఏఐవైఎఫ్ నాయకులు హెచ్చరించారు.





# కర్నూలు జి జి హెచ్ లో ఇద్దరు కొత్త డిప్యూటీ సూపరింటెండెంట్ల నియామకం

### -పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి కీలక నిర్ణయం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జి జి హెచ్ పరిపాలనా విభాగాన్ని మరింత దృఢపరిచే దిశగా ఇద్దరు సీనియర్ అధ్యాపకులను డిప్యూటీ సూపరింటెండెంట్లుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆసుపత్రి అదనపు డి.ఎం.ఇ – సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు. సైకియాట్రీ విభాగం ప్రొఫెసర్ – హెచ్ఓడీ డా. ఎన్. నాగేశ్వరరావు, అలాగే జనరల్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డా. ఎస్. లక్ష్మీబాయి కొత్తగా డిప్యూటీ సూపరింటెండెంట్లుగా నియమితులయ్యారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ. ఈ నియామకాలతో ఆసుపత్రి పరిపాలనా పనితీరు మరింత వేగవంతం అవుతుందని, విభాగాల మధ్య సమన్వయం మెరుగుపడుతుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పెద్ద ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్లు ఈ అవకాశం ఇచ్చినందుకు సూపరింటెండెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. నాగేశ్వరరావు, డా. లక్ష్మీబాయి, ఆర్ ఎం ఓ డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల తదితరులు పాల్గొన్నారు

# చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని కలెక్టర్ కు ఏఐటియుసి వినతిపత్రం.



**ఎమ్మిగనూరు, నవంబర్, 17,(రిపబ్లిక్ న్యూస్):** మున్సిపల్ పారిశుద్ధ విభాగంలో పనిచేస్తున్నటువంటి 13 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులు కరోనా సమయం లో విధులు నిర్వహిస్తూ చని పోయిన కార్మిక కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని నేడు కర్నూల్ లోని ప్రజా ఫిర్యాదుల వేదికలో కలెక్టర్కు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ము నెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ము నెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపల్ పారిసిద్ద విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాల్ని ఆదుకోవాలని అనేకమార్లు మున్సిపల్ అధికారులకి జిల్లా కలెక్టర్లకి ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డికి ప్రస్తుత ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి గారికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు ఇచ్చే రెండు లక్షల రూపాయలు తీసుకోకుండా ఉద్యోగాలు కావాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ నాలుగు సంవత్సరాల నుండి ఈ సమస్యను పరిష్కారం కాకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అందుకే గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏఐటీయూసీ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులతో ఆందోళనలో నిరసనలు నిర్వహిస్తూ ఈరోజు రిలే నిరాహార దీక్షలో చేపట్టడం జరిగిందని ఈ న్యాయమైన కార్మికుల సమస్య ను పరిష్కారం చేయకపోతే 15 రోజులు 15 రోజుల తర్వాత మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె చేస్తారని వారి జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికు లు విధులు బహిష్కరించి సమ్మె చేస్తే ప్రజలకు జరిగేటువంటి ఇబ్బందికి మున్సిపల్ అధికారులు బాధ్యత వహించ వలసి వస్తుందని అందుకే తక్షణమే చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కలెక్టర్ గారిని కోరారు. కలెక్టర్ హామీ కార్మిక కుటుంబాలను ఆదుకుంటానని వారి పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి ఈ సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ గారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నడిపించాలని సీసీఐ అధికారులకు కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)**

పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా వ్యవస్థను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. సోమవారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని మంజిత్ కాటన్ జిన్నింగ్ %డ% ప్రెసింగ్ యూనిట్‌లో సీసీఐ నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, రైతులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేయాలని సీసీఐ అధికారులకు స్పష్టం చేశారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఏ విధమైన ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు.



కిసాన్ కపాస్ యాప్ ద్వారా ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ సమయాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే పత్తిలో 13%-%14 శాతం తేమ ఉన్నా కూడా కొనుగోలు చేయాలని సీసీఐ ప్రతినిధులను ఆదేశించారు. రైతులకు అసౌకర్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, సీసీఐ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి ఎయిర్పోర్టు లో స్వాగతం పలికిన కర్నూల్ ఎంపీ



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)**

సోమవారంకర్నూలు జిల్లా పిన్నాపురంలోని గ్రీన్ కో సోలార్ పవర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా ఓర్వకల్లు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర విద్యుత్ మరియు గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రితో కలిసి ఎంపీ హెలికాప్టర్ లో పిన్నాపురం కి వెళ్ళారు. ఈ సందర్భంగా గ్రీన్ కో ప్రాజెక్టు కు సంబంధించిన పలు అంశాల పై మంత్రి మనోహర్ లాల్ తో ఎంపీ నాగరాజు చర్చించారు

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు

### కర్నూలులో 187 టిడ్కో ఇళ్ల పంపిణీ గృహాల పూర్తికి రూ.18 కోట్లు విడుదల

### మార్చి 31లోపు 10 వేల ఇళ్ల పనులు పూర్తి -మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కట్టివ్వడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు జగన్నాథగట్టు ప్రాంతంలోని ఎన్టీఆర్ కాలనీలో నిర్మించిన టిడ్కో గృహాల్లో 187 ఇళ్లను మంత్రి, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,61,040 టిడ్కో గృహాల్లో 1.40 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని, వాటిలో కేవలం కర్నూలులోనే 10 వేల ఇళ్లు నిర్మాణంలో ఉండటం ఈ ప్రాంతానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. మిగిలిన గృహాల నిర్మాణానికి రూ.18 కోట్లు ప్రత్యేకంగా మంజూరు చేయించడం వల్ల పనులు వేగవంతమయ్యాయని వివరించారు. 976 ఇళ్లలో మొదటి విడతగా 187 ఇళ్లను పంపిణీ చేస్తుండగా, మొత్తం ప్రాంతం 40 వేల జనాభాతో చిన్న పట్టణంలా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సౌకర్యాల కల్పన కోసం పోలీస్ ఔట్‌పోస్ట్, యూటర్న్ పాయింట్, అర్బన్ హెల్త్ సెంటర్, స్కూల్ వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు ఆలస్యం చేయకుండా మార్చి 31 నాటికి మిగిలిన ఇళ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. పరిశ్రమలు ఎక్కువగా వస్తుండటంతో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగనున్నాయని మంత్రి తెలిపారు.



# బెల్లం టీ షాప్ ప్రారంభం

### యువత వ్యాపారంలో ఎదగాలని పిలుపు

**ఎమ్మిగనూరు, నవంబర్, 17,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్బీఐ ఎదురుగా బెల్లం టీ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త అప్నా శేఖర్ మాట్లాడుతూ, యువత వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతకు స్ఫూర్తినిస్తాయని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో ప్రొపెటర్ సి.దస్తగిరి, నాగేష్, తెలుగుదేశం నాయకులు శంకర్ గౌడ్, బండేనవాజ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వమే అరటి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

## అరటి గెలలతో పండ్ల తోటల రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా





**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పండ్ల తోటల రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా రైతులు పండించిన టన్ను అరటికీ రూ. 15 వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే కొనాలని వారు డిమాండ్ చేశారు. అరటి రైతుల పట్ల ప్రభుత్వాన్ని నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పండ్ల తోటలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అరటి సుమారు 15 వేల హెక్టార్లలో సాగు చేశారు ఎకరాకు లక్ష రూపాయలు రైతుల అప్పులు చేసి పెట్టుబడి పెడితే కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు రాకపోవడంతో తోటలలోనే చెట్లు మీద అరటి గెలలు మాగి రాలిపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. మాగిపోతున్న పంటను రైతులు తొలగించి వంకల్లో పారే వేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. అందులో భాగంగానే వ్యాపారస్తులు సిండికేట్ అయి 2 వేల నుండి 3 వేల రూపాయలకు టన్ను మించి కొనని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వం హార్టికల్చర్ హబ్ అని కంపెనీలు వచ్చి కొంటాయని చెబుతున్న... ఆచరణలో జరిగే పరిస్థితి కనపడలేదన్నారు. సుమారు జిల్లాలో సాగుచేసిన 75 శాతం పంట కోత దశలో ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి టన్ను 15 వేలతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.
ఉద్యాన శాఖ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అరటి తోటలు పరిశీలించి జరిగిన నష్టం ప్రభుత్వానికి నివేదిక అందించే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. నష్టపోయిన అరటిరైతులకు టన్ను 15 వేలకు తక్కువ అమ్మిన రైతులకు ఇన్సెంటివ్ రూపంలో ప్రభుత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ ద్వారా అరటి ఇతర పండ్ల తోట రైతులకు రావలసిన సబ్సిడీలు ఇచ్చి పండ్లతోట రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ అధికారులతో కంపెనీలతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. మీ కష్టాలను ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరటి రైతులు హనుమంతు, చిన్న ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాసులు, సంజీవరెడ్డి, వెంకట, కొండ, బి.చంద్రశేఖర్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, గంగిరెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పీపీపీ విధానంతో పేదలకు వైద్య సేవలు భారం

## -నగర మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానంతో పేదలకు వైద్య వైద్య సేవలు భారం అవుతాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. పీపీపీ విధానానికి వ్యతిరేకంగా నగరంలోని 18వ డివిజన్ పరిధిలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం కార్పొరేటర్ ముంతాజ్,జిల్లా గ్రీవిన్స్ సెల్ అధ్యక్షులు భాకే హాబీబుల్లా ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మాణం చేపట్టి పేదలకు వైద్య విద్యను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారన్నారు. అన్ని జిల్లాలలో ఒక్కొక్క మెడికల్ కాలేజీ నిర్మించి విద్యార్థులు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ లను పిపిపి విధానంలోకి తీసుకువచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వ పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని,వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమంలో స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ క్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్, వైసీపీ నాయకులు దాదు,ఖాజా,నూర్ మహమ్మద్ , కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేశాం ప్రాధాన్యతలు ఇవ్వండి

**అనంతపురం క్లాక్ టవర్, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ ను కర్నూలులోని ఆయన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ మార్కెట్ మహేష్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ మహేష్ శిరిశాల రాంబాబు మాట్లాడుతూ 2019 లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాక్షస పాలనను తట్టుకొని నాలుగు సంవత్సరాల పాటు అనంతపురం నగరంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాం ఎన్నో కేసులు బనాయించినా వెన్ను చూపకుండా పార్టీ గెలుపుకై పనిచేసిన తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాకూడదని పనిచేసిన వారికి పదవులు



వస్తున్నాయని, విచారించి వాస్తవాలు తెలుసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు యశ్వంత్ రాయల్,రుద్రంపేట పంచాయతీ ప్రధాన కార్యదర్శి వడ్డే మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలు పట్టించుకోని కూటమి ప్రభుత్వం

## -వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు



**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్)**
అకాలవర్షాలకు పంట నష్టపపోయిన న రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలి అని వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గ్రీవెన్స్ లో ఆకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గౌస్ బేగ్, జిల్లా ప్రధనకార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజ విభాగం రాష్ట్ర అధికారప్రతినిధి గోర్ల మారుతీ నాయుడు,మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బెగ్, యస్.టి. విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ తదితరులు విన్నవించారు. పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి,పెద్దవడుగూరుతో పాటు అనేక మండలాల్లో గత మార్చి ఏప్రిల్ నెలలో విపత్తు తుపాన్ వల్ల కురిసిన ఆకాల గాలి వర్షాలకు దెబ్బ తిన్న అరటి, మొక్కజొన్న, దానిమ్మ లాంటి పంటలతో పాటు సాధారణ పంటలు పూర్తిగా నష్టం జరిగి రైతులు అప్పులు కావడం జరిగిందన్నారు. అప్పటి అధికారులు కూడా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందిస్తామని ప్రకటనలు చేయడంతో పాటు తుఫాన్ ద్వారా రైతుకు జరిగిన నష్టం పై అప్పటి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఉద్యాన పంటలుకు రూ. 3 కోట్ల 19 లక్షలు సాధారణ పంటలుకు రూ.32 కోట్లు 28 లక్షలు మొత్తంగా రూ.47 కోట్లా 47 లక్షలు నష్టం జరిగినట్లుగా ప్రభుత్వానికి నివేదికలు పంపించిన కూడా ప్రభుత్వం నుంచి రైతులకు పంట నష్టపరిహారం అందలేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులకు పరిహారం చెల్లించాలి వారు కోరారు. లేని పక్షంలో వైఎస్ఆర్ పార్టీ తరుపున నష్టపోయిన రైతుల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వ మెడలు వంచి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు.

# సీఐ ప్రోత్బల్యంతోనే గుడిసెలు తొలగింపు

## ప్రైవేట్ రౌడీ మూకలతో పేద ప్రజలపై దాడి -రెవెన్యూ అధికారులు, సీఐపై చట్టపైనమైన చర్యలు తీసుకోండి

## రైతు కూలీ సంఘం కోశాధికారి రాయుడు డిమాండ్ -డిఆర్ఓ మలోలకు వినతిపత్రం అందజేత

**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**
కూడేరు మండల వ్యాప్తంగా అనేక భూ సమస్యలు ఉన్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు పేర్కొన్నారు. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా, మండల వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కేటాయించాలని అనేకసార్లు కలెక్టర్లకు కూడేరు తాసిల్దారులకు అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పరిష్కారం చేయకపోగా నెలరోజులు పాటు పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసము ఉన్నామని తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు వీటన్నిటిని పరిశీలించాల్సింది పోయి బలవంతంగా పోలీసులను పెట్టి అక్టోబర్ 29న అర్ధరాత్రి మూడు గంటల సమయంలో గాఢ నిద్రలో ఉన్న పేద ప్రజల ను ఇబ్బంది పెట్టి అనేక మాటలతో దుర్భాషలాడి గుడిసెల్లో ఉన్న సామాగ్రిని కూడా తీసుకుంటామన్న వినకుండా 200 మంది పోలీసులు ప్రైవేట్ వ్యక్తులను ప్రోత్సహించి రెవెన్యూ అధికారులు వెనుక ఉండి ఈ తతంగాన్ని నడిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. 200 మంది గూండాలు కత్తులు తీసుకొని వచ్చి అక్కడున్న పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి మహిళలు అని చూడకుండా వారిని పక్కకు ఈడ్చి పడేసి సామాగ్రిని నిత్యవసర సరుకులు మొత్తం చెల్లాచెదురుగా వేసి సరుకులతో సహా గుడిసెలను ధ్వంసం చేశారన్నారు. వీటి పైన తహసిల్దార్ ని విచారణ కోరగా ఎటువంటి



సమాచారం ఇవ్వకుండా గుడిసెలను వందలాది మంది పోలీసులు ప్రైవేట్ సైన్యంతో గుడిసెలను ధ్వంసం చేశారని మండిపడ్డారు. తహసిల్దార్ అనుమతితోనే పోలీసులు గుడిసెలను తొలగించారన్నారు. కూడేరు సిఐ ప్రోత్బల్యంతోనే అర్ధరాత్రి గుడిసెల్లో నిద్రిస్తున్న వారిపై దాడులు చేసి, గుడిసెలను ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. సీఐ దగ్గరికి వెళితే తహసిల్ దగ్గరికి వెళ్లి రిపోర్ట్ తీసుకోండని తెలిపారని, తాసిల్దారు దగ్గరకు వెళితే సమాచారం చట్టం కింద అడిగిన సమాచారాన్ని ఇవ్వలేదని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద అడిగేలోపే వివరాలు ఇచ్చేలోపే తారుమార చేసే పరిస్థితుల్లో కూడేరు ఎమ్మార్వో వ్యవహరిస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అఖిల భారత రైతు కూలీ సంఘం కోశాధికారి రాయుడు సమక్షంలో డిఆర్ఓ మలోలకు వినతిపత్రం అందజేశారు. డిఆర్ఓ మనలో మాట్లాడుతూ



తహసిల్దార్ అడిగినప్పుడు సమాచారాన్ని ఇవ్వలేదు కనుక ఆయనపై విచారణ చేపడతామన్నారు. ఆయన తప్పుగా వ్యవహరించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్కడున్న తాసిల్దార్ సిఐ గుండాలు రౌడీలను తీసుకువచ్చి గుడిసెలను దంచం చేయడానికి సీఐ పూర్తి సహాయ సహకారాలు అందించారని తెలియజేశారు. తహసిల్దార్ సమాచారం ఇవ్వకపోవడం పోలీసులు వచ్చి గుడిసెలను తొలగించడం సరైనది కాదని వెంటనే దీనిపైన విచారణ చేసి తాసిల్దారుపై సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని రైతు కూలి సంఘం కోశాధికారి రాయుడు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల అధ్యక్షుడు సన్నప్ప, అరుణోదయ సంస్కృతి సమాఖ్య మండల కార్యదర్శి రాజేష్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య మండల అధ్యక్షుడు గంగాధర్, అఖిలభారతి రైతు కూలీ సంఘం సభ్యులు వేణు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పార్లపల్లి పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, నవంబర్, 17,(రిపబ్లిక్ న్యూస్):** మండలం పార్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. గిడ్డంజనేయ స్వామి రథోత్సవంలో పాల్గొని, వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల సమర్పించారు. గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, అంగన్వాడి సెంటర్%-%4 మరియు సీసీ రోడ్లను ప్రారంభించారు. అనారోగ్యంతో ఉన్న టీడీపీ కార్యకర్తను పరామర్శించి, ప్రాథమిక పాఠశాలను సందర్శించి, గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలి

## అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్

**అనంతపురం కనేకల్, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**
ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలైన ప్రజలకు ఇళ్ల పట్టాల స్థలాలు లేని వారికి ఇవ్వాలనీ అఖిల భారత రైతు కూలీ సంఘం అనంతపురం జిల్లా కార్యదర్శి సి. నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కనేకల్ మండల కేంద్రంలో కె. కొత్తపల్లి గ్రామంలోని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల ఉన్నారు. మీరందరూ ఎస్సీ, ఎస్,టి బి,సి మైనార్టీ కులాలకు చెందిన వారనీ అఖిల భారత రైతు కూలి సంఘం కార్యదర్శి నాగరాజు తెలియజేశారు. వీరందరు కేవలం కూలిపై ఆధారపడి బ్రతుకుతున్నారన్నారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతంలో వారికి 3 సెంట్లు, పట్టణంలో



వారికి 2 సెంట్లు, పట్టాలిస్తానని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాగ్దానం చేయడం జరిగింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు కావస్తున్నది. కానీ ఇంతవరకు అమలు కాలేదు. అందువలన ఇప్పుడైనా నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాల కొరకు అప్లికేషన్స్,ఆధార్ క,రేషన్ కార్డు జిరాక్స్ లతో పాటు పాస్ ఫోటోలు అర్జితో జతపరచి ఇస్తున్న



ఇస్తున్నామన్నారు. అందులో భాగంగాఇచ్చిన అర్జీలను అన్నింటిని పరిశీలించి హర్కులైన వారందరికీ పట్టాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు. అర్జీలన్నీ ఆన్లైన్ లో కంప్యూటర్ ఈ కరణ చేయాలని కోరారు. , ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు మల్లయ్య, లింగన్న, ఐఎఫ్టియు చిక్కన్న, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,



# క్రీడా రంగంలో తొలి అడుగుతో మెరిసిన చిన్నారి షేక్ సాయిదా

**రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో కాంస్య పతకం సాధించిన కర్నూలు చిన్నారి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)**
కాకినాడలో 15, 16 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో కర్నూలుకు చెందిన చిన్నారి షేక్ సాయిదా ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించింది. వైట్ కలర్ హెల్మెట్ ధరించి క్రీడా మైదానంలోకి అడుగుపెట్టిన సాయిదా, వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో ధైర్యంగా పాల్గొని తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది.ప్రతి రౌండ్‌లో ప్రత్యర్థులతో ధైర్యంగా పోటీ పడి, నేర్చుకున్న టైక్వాండో సాంకేతికతలను సమర్థంగా వినియోగించిన సాయిదా ప్రదర్శనకు నిర్వాహకులు, ప్రేక్షకులు విశేషంగా అభినందనలు తెలిపారు. చిన్న వయస్సులోనే ఇంత ధైర్యం, క్రమశిక్షణ చూపించడం నిజమైన ప్రేరణగా నిలుస్తుందని క్రీడా గురువులు ప్రశంసించారు.పోటీల అనంతరం జడ్జీలు సాయిదాను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె విజయం పట్ల కుటుంబ సభ్యులు, గురువులు ఆనందం వ్యక్తం చేశారు

# విశాఖ( సిఐఐ )భాగస్వామ్య సదస్సులో కర్నూలుకు ప్రాధాన్యం

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కి టిడిపి నేతల కృతజ్ఞతలు**

**కర్నూలు జిల్లా అభివృద్ధి దిశగా పరిశ్రమల ఏర్పాటు పెద్ద ముందడుగు**

**పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేసిన కృషిని ప్రశంసించిన పి. తిక్కారెడ్డి మరియు టిడిపి నాయకులు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)**
విశాఖపట్నంలో నిర్వహించిన (సిఐఐ) భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రంగంలో చారిత్రాత్మక వేదికగా నిలిచిందని, ఈ సదస్సులో ఉమ్మడి కర్నూలు జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి. నారా లోకేష్ కు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి. తిక్కారెడ్డి, జిల్లా టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో పార్టీ శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి, డిసిఎం %ఆ% వై.నాగేశ్వరరావు యాదవ్, ఆదోని నాయకుడు కె. ఉమాపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న తప్పుదోవ నిర్ణయాల వల్ల రాష్ట్రంలో ఉన్న అనేక పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోయాయని, అయితే ఇప్పుడు విశాఖ (సిఐఐ )సదస్సు ద్వారా పరిశ్రమలను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చే పనిలో ప్రభుత్వం విజయవంతమైందని తెలిపారు.
మంత్రి లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లా నిరుద్యోగ సమస్యను గుర్తించి పరిశ్రమల అవసరాన్ని స్పష్టంగా చెప్పారనీ, ఈ రోజు ఆ మాటకు నిజం చేస్తూ జిల్లాకు న్యాయం జరిగిందని టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రాయలసీమ, కోస్తా ఆంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు తెలిపారు. కార్యక్రమంలో బి. సంజీవ లక్ష్మి, కె. నాగేంద్రకుమార్, పి. రవికుమార్, జె. పుల్లయ్య, డా. కె.వి. సుబ్బారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సారు కోడూరు అభివృద్ధికి పరిశ్రమలు ఇవ్వండి

**: పంతగాని,**

**ఓబులవారిపల్లి నవంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారు నియోజకవర్గం రైల్వే కోడూరు కు పరిశ్రమలు ఇప్పించి నిరుద్యోగ యువతను గల్ఫ్ దేశాలకు పోకుండా ఆదుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక విభాగాల అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ కోరారు సోమవారం ఆయన రైల్వే కోడూరు లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గ పండ్ల తోటలకు భారతదేశం పేరుగాంచిందన్నారు ఇలాంటి ప్రాంతంలో నిరుద్యోగ యువత అధికంగా పెరిగిపోయింది అన్నారు జీవనోపాధి కొరకు ఈ నియోజకవర్గంలోని అధిక శాతం మంది మహిళలు పురుషులు గల్ఫ్ దేశాలను ఆశ్రయించడం కొన్ని దశాబ్దాలుగా జరుగుతుందన్నారు ఈ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు లేక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేక పేద కుటుంబ సభ్యులకు జీవనం కొనసాగడం కష్టతరంగా మారడంతో



ఏపీ రాష్ట్రంలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాలకు వెళ్లడం జరుగుతుందన్నారు దీని ద్వారా అనేకమంది ఏపీ రాష్ట్రానికి చెందిన మహిళలు నిరుద్యోగ యువతీ యువకులు జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశాలకు వెళ్లి నానా ఇబ్బందులు ఎదుర్కొని అనేక అవమానాలకు గురై ప్రాణాలు కోల్పోయి సేవలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు ఇలాంటి వాటితో అనేక కుటుంబాలు జీవనం కొనసాగించే జీవనాధారమైన తల్లిదండ్రులను కోల్పోయి రోడ్డున పడ్డ దాఖలాల కూడా లేకపోలేదు రైల్వే కోడూరులో ఎప్పటి నుంచో ఉన్న అప్సా ఫ్యాక్టరీ కూడా మూసి వేయడం జరిగింది అన్నారు ఎన్ని ప్రభుత్వాలు మారిన దాన్ని తెరిపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నం చేసిన ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ లేరన్నారు 19 51 నుంచి ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గంలో అధిక శాతం విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోయారన్నారు ప్రపంచ మేధావిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే కోడూరు పై ప్రత్యేక దృష్టి పెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి గల్ఫ్ వలసలను ఆపాలని కోరుతున్నామన్నారు ఈ మేరకు ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తమ వంతుగా తెలియజేయడం జరిగిందని వినతి పత్రాలు ద్వారా మళ్లీ
విన్నవించుకుంటామని ఆయన తెలియజేశారు, సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి తీసుకొస్తున్నటువంటి లక్షల కోట్ల పెట్టుబడుల్లో ఒకటి రెండు పరిశ్రమలైన రైల్వే కోడూరు నియోజకవర్గంలో స్థాపించి ఇక్కడ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను

# స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**పరిశ్రమలు మరియు ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి**



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో సిపిఎం పార్టీ చేపట్టిన ఆటో జాతను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ గౌస్ దేశాయ్ ప్రారంభించారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న పాల్గొన్నారు ఆటో జాత కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్ మధుసూదన్ అధ్యక్షత వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమల హబ్బు పేరుతో 30 వేల ఎకరాలకు పైగా రైతుల భూములను తీసుకుని 10 సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు అనేకమంది రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో మరియు స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు సాగు దారుల న్యాయమైన నష్టపరిహారం చెల్లించి వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వ్యవసాయ కార్మికులకు వృత్తిదారులకు పునరావాసం కల్పించాలని ఉన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా రైతులు వ్యవసాయ కార్మికులను చదువుకున్న నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని విమర్శించారు వచ్చిన పరిశ్రమలు సోలార్ జయరాజ్ స్టీల్ రక్షణ పరిశోధన కేంద్రం ఎయిర్పోర్ట్ ఇతర పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాలు బీహార్ రాజస్థాన్ ఛత్తీస్గఢ్ బెంగాల్ హర్యానా తదితర కార్మికులను తెచ్చి స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతను విస్మరించారని అన్నారు అదేవిధంగా గ్రామాలలో రోడ్లు మురుగునీటి కాలువలు మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలని వికలాంగులు వితంతువులు వృద్ధాప్య పింఛన్లను పునరుద్ధరించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పేదవాడికి మూడు చెట్ల స్థలం పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు ఈనెల 19వ తారీఖున ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో యువత రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు టి మల్లేష్ మరియు స్థానికులు బుజ్జన్న హరి రవి రవీంద్ర అశోక్ జగన్నాథం రామాంజనేయులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు

# ఏ బి గ్రేడ్ ముగ్గురాయి ఆ కంపెనీకేనా?

**ఏపీఎండిసి పై విమర్శలు.**

**ఓబులవారిపల్లి నవంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం ఆంధ్ర ప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ మంగంపేట పరిధిలో కొన్ని పల్వరైజింగ్ మిల్లులకు ప్రభుత్వాలు ఏవైనా అధికారులు ఎవరైనా మాకు రావాల్సిన ఖనిజం వాటా ముగ్గురాయి సరఫరా వస్తూ ఉంటుందని ఊహల్లో కొంతమంది కంపెనీ యజమానులు అంతా మా ఇష్టం అన్న ధీమాతో ఊహల్లో బతికేస్తున్నారు ఈ నేపథ్యంలో గత 30 సంవత్సరాలుగా ఎటువంటి పౌడర్ ఆడకుండా మిల్లులు లీజుకు తీసుకొని కొంతమంది కంపెనీ యజమానులు ఆ మిల్లుల ద్వారా డివోలు కట్టి పల్వ రైజింగ్ మిల్లులకు ముగ్గురాయిని సరఫరా చేసుకొని పౌడర్ చేయించి కొంత చేయించకుండా సి ఎన్ డి ఏ గ్రేడ్ కనిజంలో సీ గ్రేడ్ పౌడర్ కల్తీ చేయించి ఎగుమతి చేస్తున్నారని ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి ,అధికంగా ఒక పీవీఎస్ఎస్ ఏ కంపెనీలో అన్ని గ్రేడ్లు ముగ్గు రాయి ఖనిజం అధికంగా నిలువలు ఉన్నట్లు తెలుస్తోంది అయినా వీటిని పర్యవేక్షించాల్సిన ఏపీఎండిసి అధికారులు ముడుపులు అందుకుని ఏమీ తెలియని వెర్రి పప్పలా విధులు కొనసాగిస్తున్నారని విమర్శలు మెండుగా వినిపిస్తున్నాయి గత వైఎస్ఆర్సిపి ప్రస్తుత కూటమిప్రభుత్వామైన పేరుకే ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప పర్యవేక్షణ కరువైందని మరికొందరు ఆరోపిస్తున్నారు గతంలో కూడా సీసీ కెమెరాలు కల్లుగప్పి కోట్లాది రూపాయలు విలువచేసే ఏ గ్రేడ్ ముగ్గురాయి ఖనిజాన్ని పక్క దారి పట్టించి కోట్లకు కోట్లు దండుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయని అన్ని విధాలుగా ఇటువంటి కంపెనీలకు డ్రైవర్లు లోపాయికారి




ఒప్పందాలు కుదుర్చుకొని వందల టన్నులు ఖనిజాన్ని ఆ కంపెనీలలోనే డంప్ చేస్తున్నారని సమాచారం ఏది ఏమైనా అటు విజిలెన్స్ ఇటు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఏపీఎండిసి సంస్థలో కొంత మందిని పర్యవేక్షించాల్సిన కమిటీని నియమించినప్పటికీ వారు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా రికార్డులు ఎంక్వయిరీలు తేల్చాయని విమర్శలు వస్తున్నాయి ఏది ఏమైనా ఇంటిదొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడన్న చందంగా ఇక్కడ వ్యవహారం సాగుతోందని తెలుస్తోంది అందరూ మంచివాళ్లే కానీ మరి ముగ్గురాయి దొంగతనం ఎలా జరిగింది 15 మందిని ఎలా సస్పెండ్ చేశారు అన్న ప్రశ్నకు జవాబు దొరకలేదని తెలుస్తోంది ఇలాగే ప్రస్తుతం ఏపీఎంబిసి ప్రతి పల్వరైజింగ్ మీల్లుకు రోజుకు 130 టన్నులు సి గ్రేడ్ సరఫరా బలిసిన వ్యక్తులకు కావాల్సినంత తోలుతున్నారని బక్క చిక్కిన పల్వరైజింగ్ పిండి మీల్లులకుమాత్రం సరిపడా ఖనిజన్ని సరిపడా చేయడం



లేదని ఆరోపణలు వెలుగుతున్నాయి పలుమార్లు ముగ్గురాయి చోరీలు జరిగినప్పటికీ అవి బయటికి పోకుండా గోప్యంగా అక్కడ పనిచేసే ఇంటి దొంగలే సమాచారాన్ని బయటకు తెలియకుండా మేనేజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా ముగ్గురాయి కొన్ని కంపెనీలకే అధికంగా సరఫరా చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవచూపి చిన్న వ్యాపారస్తులకు కూడా డివోలు కట్టిన వారికి ముగ్గురాయి సరఫరా సకాలంలో అందించి సహకరించాలని పలువురు వ్యాపారస్తులు కోరుతున్నారు

# నందిగామ బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 17: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ బస్టాండ్‌లో సోమవారం సాయంత్రం ఓ గుర్తుతెలియని వ్యక్తి మర్మమైన రీతిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. సుమారు 55%-%60 ఏళ్ళు వయస్సు గల వ్యక్తి పెనుగంచిప్రోలు నుంచి నందిగామకు వచ్చిన బస్‌లో ప్రయాణించి, బస్ దిగిన కొద్ది సేపటికే అక్కడికక్కడే కుప్పకూలినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. తెలుసుకునే సరికి అతడి తల వెనుక భాగంలో రక్తగాయం కనిపించడంతో అక్కడున్నవారు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది అతన్ని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ డ్యూటీ డాక్టర్ ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.
మృతుడు తెల్లని నిండు చేతుల చొక్కా, బ్లూ రంగులో తెలుపు%-% ఎరుపు పూల డిజైన్ ఉన్న లుంగీ ధరించి ఉన్నాడు. అతని జేబులో పెనుగంచిప్రోలు నుండి నందిగామ వరకు ఉన్న %=జ% టికెట్ మాత్రమే లభించిందని పోలీసులు వెల్లడించారు. పేరు%-%ఊరు తెలియని ఈ వ్యక్తి ఎత్తు సుమారు 5 అడుగులు, రంగు చామనచాయగా ఉన్నాడని పోలీసులుతెలిపారు. ఈ వ్యక్తిని గుర్తించగల వారు క్రింది నంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా నందిగామ పోలీసులు కోరుతున్నారు:
నాయుడు - 8332983808. సాతకర్ణి - 9440796456
.మొంహనా రావు -9440796457%నందిగామ పోలీస్ స్టేషన్ - 08678-275233

# 35 కోట్ల భారీ మోసం.. నలుగురు అరెస్ట్.


**నంద్యాలనవంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**
కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మార్గదర్శకత్వంలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు దొర్నిపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం. 95/2025 కేసులో నిందితులు నలుగురిని ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ ఆధ్వర్యంలో 16 నవంబర్ సాయంత్రం దొర్నిపాడు%-%కొండాపురం ప్రాంతంలో పోలీసులు అరెస్ట్ చేశారు. **అరెస్టు అయిన నిందితులు:** అంతపు రాజా రెడ్డి (అనంతపురం జిల్లా)సింగతల ఉమా మహేశ్వర రెడ్డి (నంద్యాల జిల్లా)బాచిరెడ్డి వీరా రెడ్డి (దొర్నిపాడు)బాచిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (దొర్నిపాడు)**కేసు వివరాలు:** ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను నమ్మబలికి గ్రామాల వారీగా భారీగా డిపాజిట్లు వసూలు చేసినట్లు




విచారణలో తెలిసింది. మొదట కుటుంబ సభ్యులకు డబ్బులు చెల్లించి నమ్మకం కల్పించి తరువాత మరింత మందిని చేర్చుకున్నారు. దీంవల్ల అనంతపురం జిల్లా గొడ్డుమర్రి గ్రామంలో 250 మంది, దొర్నిపాడు గ్రామంలో 950 మంది సహా మొత్తం 1200 మందినుంచి 35 కోట్లకు పైగా వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు.చెల్లింపులు నిలిపివేయడంతో కేసులు నమోదవుతాయనే భయంతో నిందితులు పరారీలో ఉండగా, పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి ల్యాప్‌టాపులు, మొబైల్ ఫోన్లు, ప్రామిసరీ నోట్ కాపీలు స్వాధీనం చేసుకున్నారు. **పోలీసుల హెచ్చరిక:**సులభంగా డబ్బు వస్తుందని చెప్పే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత పథకాలపై నమ్మకం పెట్టొద్దని డీఎస్పీ కె. ప్రమోద్ విజ్ఞప్తి చేశారు.మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నందిగామలో డీజీ లక్ష్మీ సెంటర్ ప్రారంభం

## ప్రారంభించడంలో పాల్గొన్నా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్‌లో మున్సిపల్ మరియు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీజీ లక్ష్మీ సెంటర్ ను సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. సెంటర్ ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణలు, ఆర్థిక సాయం, వనరుల సమన్వయం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. మహిళల ఆర్థిక స్వావలంబన మరియు కుటుంబ అభివృద్ధికి ఈ సెంటర్ కీలకం అవుతుంది. ప్రభుత్వం స్థానిక మహిళలకు మరిన్ని అవకాశాలు మరియు ప్రోత్సాహక పథకాలు అందించేం దుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, మున్సిపల్ అధికారులు, మెప్మా ప్రాజెక్టు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మాభూములు మాకు ఇప్పించండి.

## - దళిత రైతుల అభ్యర్థన.

**ఓబులవారిపల్లి నవంబర్ 17 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు కమ్మ పల్లె హరిజనవాడకు చెందిన పందికాళ్ళ ఈశ్వరయ్య బొమ్మి చెంగయ్య బొమ్మి శ్రీనివాసులు మరియు నరసింహులు పేర్లు గల దళిత రైతుల భూములను అగ్రకులాలకు చెందిన రమేష్ నాయుడు సురేష్ నాయుడు శివయ్య నాయుడు ధర్మానాయుడు ఈ నలుగురు దౌర్జన్యంతో దుర్మార్గంగా హింసించి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేసి ఆ భూములను ఆక్రమించుకున్నారని, అన్యాయంగా అక్రమంగా దౌర్జన్యంతో మాపై దాడి చేసి మా అనుభవంలో ఉన్న భూములను ఆక్రమించుకున్నారని, వారు ఆక్రమించుకున్న భూములను న్యాయబద్ధంగా మాకు తిరిగి ఇప్పించాలని అఖిలభారత అంబేద్కర్ సేన కు వినతి పత్రం అందించి తమ గోడును ఆవేదనను తెలియజేశారు చిన్నఓరంపాడు రెవెన్యూ పొలంలోని 2562 సర్వే నెంబరు భూమిని కొన్ని



సంవత్సరాలుగా దళిత పేద రైతులమైన మేము వ్యవసాయం చేసుకుంటూ అనుభవిస్తున్నాను కానీ ఈ అగ్రకురాల వారు మా భూమి పై కన్నేసి మాపై దాడి చేసి హింసించి భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యంగా ఆ భూమిని లాక్కున్నారు ఇదేమి అన్యాయమని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ మమ్మల్ని స్టేషన్లో బంధించారు పరోక్షంగా వారికి సహకరించి కబ్జా చేసిన భూమికి ఫెన్సింగ్ తీసుకునేలా సహకరించాలని దళిత రైతులు అఖిలభారత అంబేద్కర్ సేన ముందు ఆవేదన వ్యక్తం చేశారు దయవుంచి మాకు న్యాయపోరాటం చేసి మా భూమి మాకు ఇప్పించాలని అఖిలభారత అంబేద్కర్ సేనను ఆవేదనతో అభ్యర్థిస్తున్నామన్నారు



# పేదలకు పక్కా ఇళ్లు అందించడం ఈ ప్రభుత్వ ప్రాధాన్యత

## ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

### మార్చి 31 నాటికి 976 టిడ్కో ఇళ్లు హ్యాండోవర్ ఓర్వకల్లు పరిశ్రమలతో 13 వేల ఉద్యోగాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)**

పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి అందించడం ఈ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కర్నూలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. కర్నూలు జగన్నాథగట్టులో టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ 2017లోనే చంద్రబాబు ప్రారంభించిన టిడ్కో గృహాలు ఎన్నో ఏళ్ల తర్వాత పేదల చేతుల్లోకి వస్తుండటం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 18 కోట్లు మంజూరు చేయడంతో పనులు వేగవంతమై, మార్చి 31 నాటికి మొత్తం 976 ఇళ్లను పూర్తిగా లబ్ధిదారులకు అందించగలమని అన్నారు. ఈ గృహాలు అందుబాటులోకి రావడం ద్వారా వేలాది కుటుంబాలు తమ కలల గృహంలోకి అడుగుపెడతాయని తెలిపారు. అలాగే, అభివృద్ధి పనుల విషయానికొస్తే







ఓర్వకల్లు మండలం పరిశ్రమల హబ్‌గా వేగంగా మారుతున్నదని, ఇప్పటికే ఏర్పడుతున్న పరిశ్రమల వల్ల 13 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల పెరుగుదల ప్రాంత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించేలా చేస్తోందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉచుకుని ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతోందని, పేదలకు ఇళ్లు, యువతకు ఉద్యోగాలు, ప్రాంతానికి మౌలిక వసతులు అనే మూడు దిశల్లో పటిష్టంగా పని చేస్తోందని గౌరు చరితరెడ్డి అన్నారు.

# చేసిన అప్పు తీర్చక ప్రాణాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది

**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్)**

ఈరోజు బూత్కూరు గ్రామానికి చెందిన దాదాయిపల్లి శంకరయ్య తండ్రి వీరయ్య వయస్సు: 37 , కులం: కూర్మగొల్ల, అను అ తడు తన కుటుంబ అవసరాల నిమిత్తం డబ్బు అవసరం అయినందుకు తెలిసిన వారి దగ్గర చేతి బాదలుగా డబ్బులను తీసుకున్నాడు . వాటిని ఇస్తానన్నా సమయానికి ఇవ్వలేక పోతున్నాను అని మనస్థాపానికి గురయ్యి తేదీ: 16.11.2015 సాబీ 4 గంటలకు ఇంట్లో నుండి వ్యవసాయ పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేక పోగా కుటుంబ సభ్యులు వెతుకుతున్న సమయం లో తేదీ: 17.11.2025 ఉదయము 5 గంటల సమయంలో వారి యొక్క పత్తి చేనులో పడిపోయి ఉండగా కుటుంబ సబ్యులు పరిశీలించి చూడగా ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లుమృతునియొక్క భార్య దాదాయిపల్లి అమృత దారఖాస్తు మెరకు కేసు నామోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.



# రాష్ట్రవ్యాప్తంగా 92 వేల ఇళ్లు పూర్తి పేదల గృహ కల సాకారం అవుతుంది

## ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

### టిడ్కో గృహాలు పూర్తి స్థాయి సదుపాయాలతో - పేదలకు అనువైన గృహ నిర్మాణం వేగవంతం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 17)**

గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున గృహాల నిర్మాణం పూర్తవడం పేదల గృహ కల సాకారం అవుతున్నదానికి నిదర్శనమని కర్నూలు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. జగన్నాథగట్టులో టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకున్నదని, గత 17 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 92 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఇది పేద ప్రజల కోసం తీసుకున్న సంకల్పానికి



ప్రత్యక్ష సాక్ష్యమని అన్నారు. అదే విధంగా టిడ్కో గృహాల నిర్మాణంపై మాట్లాడుతూ టిడ్కో కింద నిర్మాణం జరుగుతున్న అన్ని గృహాలు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రహదారులు, రవాణా సౌకర్యం, రేషన్ %-% పెన్షన్ సేవలు వంటి అన్ని మౌలిక వసతులతో కూడిన పక్కా ఇళ్లుగా రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. ఇవి



పేదలకు చాలా అనువుగా ఉండేలా, నివాసానికి పూర్తిగా సరిపోయేలా నిర్మిస్తున్నారు అని పేర్కొన్నారు. పేదలకు ఇళ్లు ఇవ్వాలన్న నిబద్ధతతో ప్రభుత్వం వేగవంతంగా పనిచేస్తోందని, ప్రతి అర్హ కుటుంబం తన సొంత ఇంటి ఒరవడి చూసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

# మంచి మనసున్న ప్రజానాయకుడు

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం

**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలో గల చిన్నా పెద్ద వయసుతో సంబంధం తేడా లేకుండా అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా ప్రజా సేవే నా అంతిమ లక్ష్యం ప్రజల కోసం ఎంతవరకైనా నా శక్తి వంచన ఉన్నంతవరకు వారికోసం శ్రమిస్తా వారికోసం అండగా ఉంటా వారి కోసం పోరాటం చేస్తా ఇవే కాకుండా రాత్రి పగలు తేడా లేకుండా నా ప్రజలకు ఏదైనా ఆపద వస్తే అన్నా తమ్మి నాయనా అని పలకరిస్తే చాలు వాళ్లు పలకరించే లోపే ముందుండి వారి సమస్యను నా భుజాలపై ఎత్తుకొని పరిష్కరించడంలో ముందుంటా వారి యొక్క బాగు ఒగులు చూసుకోవడంలో ముందు ఉంటానని ఎవరి కడిగిన చెప్పే ఒకే ఒక్క మాట ఈ జోగిపేట పట్టణంలో డిబి నాగభూషణం దగ్గరికి వెళితే చేయి చాపలసిన అవసరం ఉండదు ఆయన అర్థం చేసుకునే శక్తి ఆ దేవుడు ఎలా కలిగించిండో తెలియదు కానీ సహాయం చేయడంలో సేవా కార్యక్రమం చేయడంలో ముందుండి నడవడం ఆయన యొక్క నిజాయితీ అది ఇంకెంతో ముందుకు కొనసాగాలని జోగిపేట పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు



# హిందూపురంలో పిచ్చోడి చేతిలో రాయి..!

## అధికారం ఉందని విర్రవీగితే గుణపాఠం చెబుతాం

## దాడులు, అక్రమ కేసులకు ఎవరూ భయపడం

## 2029లో వచ్చేది వైసీపీనే.. అప్పుడు దబిడి..దిబిడే..!

## వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**అనంతపురం జడ్పీ, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** హిందూపురంలో అధికారం అనేది పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్లు ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ అన్నారు. ఈ రోజు అధికారం ఉందని విర్రవీగే ప్రతి ఒక్కరికీ భవిష్యత్‌లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. హిందూపురంలోని వైసీపీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడికి నిరసనగా సోమవారం వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ రెండ్రోజుల క్రితం హిందూపురంలోని వైసీపీ కార్యాలయంపై టీడీపీ మూకలు దాడి చేసి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారన్నారు. కార్యకర్తలను కూడా గాయపర్చారని అన్నారు. ఆదివారం హిందూపురం వెళ్తున్న వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఇతర నాయకులను హిందూపురం సమీపంలో అడ్డుకుని వెనక్కు పంపారని తెలిపారు. బాధితుల పక్షాన అండగా ఉండాల్సిన పోలీసులు దాడి చేసిన వారికి రక్షణగా ఉండడం ఏంటని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్, హరికృష్ణ, బాలకృష్ణను హిందూపురం ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేస్తూ బాలకృష్ణ అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉండకూడదన్నట్లు వ్యవహరించడం తగదన్నారు. నియంత పాలన చేయాలంటే ఉపేక్షించేది లేదని.. దాడులు, అక్రమ కేసులకు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. హిందూపురంలో బాలకృష్ణ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి పీఏల రాజ్యం కొనసాగుతోందన్నారు. బాలకృష్ణ నియోజకవర్గానికి గెస్ట్‌లా వచ్చి వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, 2029 ఎన్నికల్లో వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని అన్నారు. మెజార్టీ ఫిగర్ దాటితే చాలు దబిడి దిబిడేనని హెచ్చరించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. అలా కాకుండా వైసీపీ నాయకులు, కార్యకర్తలను ఉండనీయం అంటే అది జరిగే పనికాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, ఉపాధ్యక్షులు వినీత్, ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శి నగేష్, నగర కార్యదర్శులు మైను, మసూద్, చంద్ర, బ్రహ్మానందరెడ్డి, యువజన విభాగం నాయకులు హర్ష, ప్రసన్న, రెడ్డి షాహిద్, రాంభూపాల్‌రెడ్డి, అంజి, గుజ్జల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భార్యకు డిజిటల్ అరెస్ట్ వేధింపులు

## ఏడుగురిని అరెస్ట్ చేసిన కడప పోలీసులు

కడప,**నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** డిజిటల్ అరెస్టు పేరుతో పలువురిని సైబర్ క్రిమినల్స్ ఇటీవల మోసం చేస్తున్నారు. సైబర్ నేరస్తుల బారిన పడి బాధితులు పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. తాజాగా తెలుగుదేశం పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భార్యను సైతం డిజిటల్ అరెస్ట్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు పుట్టా సుధాకర్ యాదవ్ . ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు ఏడుగురిని అరెస్ట్ చేశారు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు. డిజిటల్ అరెస్ట్‌కు పాల్పడిన నిందితుల్లో ఢిల్లీకు చెందిన ఐడీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. తమ నుంచి సైబర్ నేరస్తులు రూ. 1.7 కోట్లు మోసం చేశారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

----

# హత్యలు చేసి డోర్ డెలివరీ చేసిన వైసిపి

## గత ప్రభుత్వంపై మంత్రి సత్యకుమార్ విమర్శలు

విజయవాడ,**నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారని సంచలన ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. సోమవారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న రోజుల్లో స్వర్ణాంధ్రప్రదేశ్‌ని వికసిత్ భారత్‌గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈనేపథ్యంలోనే రూ. 87 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. 740 ఏకలవ్య మోడల్ స్కూల్స్ తీసుకువచ్చి గిరిజన విద్యార్థుల విద్యని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సోళ్ల బుజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పదవీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అవగాహన కలిగిన అనుభవం ఉన్న వాళ్లని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంపిక చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

----------

# ప్రజా గాయకుడు పేద ప్రజల ముద్దుబిడ్డ

# కామ్రేడ్ శేఖర్ బాబుకు విప్లవ జోహార్లు

## అమరవీరుల త్యాగాలను వృధా కానీయం -అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ సంతాపం



విప్లవోద్యమంలో అసువులు బాసిన కామ్రేడ్ శేఖర్ బాబు



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రజా గాయకుడు పేద ప్రజల ముద్దుబిడ్డ శేఖర్ బాబు మరణం చాలా విషాదకరణమని ఆయన మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రజా గాయకుడు, మాజీ అరుణోదయ నేత, పట్టణ పేదల సంఘం మాజీ కార్యదర్శి కామ్రేడ్ శేఖర్ బాబు 3 వ వర్ధంతి సభని ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం భగత్ సింగ్ కమిటీ హాల్ నందు నిర్వహించిన సంతాప సభలో అమరుడైన కామ్రేడ్ శేఖర్ బాబుకు కుటుంబ సభ్యులు, ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి రామ్ కుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం కార్యదర్శి సి.నాగరాజు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం , అఖిల భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కిష్ట, అఖిల భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి రాయుడు,పట్టణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి వీరనారప్ప, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, పట్టణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి ఫక్రుద్దీన్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర,పిడిఎస్ యూ కమిటీ సభ్యులు ఉదయ్,కమిటీ సభ్యులు కటారు రాజు, భగత్ సింగ్ నగర్ కార్యదర్శి నరేష్, పట్టణ పేదల సంఘం కమిటీ సభ్యులు మున్నా పాల్గొన్నారు. అనంతరం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారు శేఖర్ బాబు చిత్రం పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జోహార్ కామ్రేడ్ శేఖర్ బాబు జోహార్ జోహార్, మీరెత్తిన ఎర్ర జెండా మేం పడతాం చేతినిండా, అమరహే శేఖర్ బాబు అమర రహే అమర రహే అంటూ నినాదాలు చేశారు.

### నీ త్యాగం మరో లేము మా అన్న శేఖర్ అన్న....
### నీ తెగువను మరువలేము మా అన్న శేఖర్ అన్న....

అంటూ కామ్రేడ్ శేఖర్ బాబు పై అరుణోదయ సాంస్కృతిక కళామండలి బృందంచే వర్ధంతి సభా వేదికలో ఆ పాట ప్రజలను ప్రభావితం చేసింది. కళాకారులని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వీధి వీధికి మద్యం షాపులను నెలకొల్పి ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చలగాటమాడుతోందని విమర్శించారు. ప్రజా కళల్ని బ్రతికించుకోవాలి ఐక్యంతో ముందుకెళ్లాలని వారు తెలిపారు. పోరాటం చేసే కళాకారులను... కవి మరణించే ఒక తార... రాజు మరణించే.. రాతి గోడలపై అనే పాట ఎప్పటికీ చిరస్థాయిగా బతికి ఉంటుందన్నారు. కళల్ని బ్రతికించుకోవాలి మనం మనల్ని బ్రతికించుకోవాలి అందులో భాగంగా విద్య వైద్యం ఉపాధి కోసం ఎప్పటికీ పోరాటం చేయాలని తెలియజేశారు.

సమాజం పట్ల భవిష్యత్తులో మార్పు తీసుకురావడానికి అవకాశాలను తీసుకురావడానికి విప్లవోద్యులుగా కానీ, అమరవీరులుగా కానీ ఏ భవిష్యత్తుపై మెలగాలని అడుగులేసారో వారికి విప్లవ జోహార్లు అర్పిద్దామని తెలిపారు.

భగత్ సింగ్ నగర్ నిర్మాణం 1997 నుంచి కారు అడవి నుంచి అయిదు అడుగులు గుంతల వరకు పూడ్చి రోడ్ల నిర్మాణం విద్యుత్ మన జీవితంలో మార్పు వచ్చిందంటే కళాకారులు కార్యదర్శులు పార్టీ అండదండలతోనే భగత్ సింగ్ నగర్ ను ఒక నందనవనంగా ఉందని కొనియాడారు.

ఉన్న చెడు అలవాట్లను రూపుమాపి సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. ఈ సమాజంలో ఏ రుగ్మతలు ఉన్నాయో ఆ వైపు నడవకుండా మనం మన పిల్లలను ఆ చీకటిలో నుంచి వెలుతురులో జీవించాలన్న పట్టుదల లేకుంటే వంద సభలు జరుపుకున్న వ్యర్థమని తెలిపారు. పార్టీ లక్ష్యం వైపు పయనిస్తామో లక్ష్యాలు మారతాయని ఆ రుగ్మతల నుంచి బయటపడి జీవిస్తామని తెలిపారు. మనలో హానికరమైన పద్ధతులను విసర్జించి విప్లవ ఉద్యమం ఆశయ సాధన కోసం అడుగులేసినప్పుడే అడుగంటి ఉన్న పేద ప్రజల కోసం ఆ మహానుభావులు చేసిన సేవల్ని స్మరించుకుంటూ ముందుకు పోవడానికి తోడ్పడుతుందన్నారు.

### కళా రంగం ఎంతో తోడ్పాటు నిస్తుంది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉద్యమంలో అసువులు బాసిన అరుణోదయ కళాకారులకు విప్లవ జోహార్లు అర్పించారు. అమరుడైన కామ్రేడ్ శేఖర్ బాబు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపుమేరకు కార్యక్రమాలలో పాల్గొని ఉత్తేజపరిచే పాటలు పాడేవారని గుర్తు చేశారు. అరుణోదయ రామారావు, గోరేటి వెంకన్నతో కలిసి పనిచేశారన్నారు. కొన్ని జాడ్యాల నుంచి బయటపడలేని శేఖర్ ఆ కామ్రేడ్ గత చరిత్రను గుర్తు చేశారని ఆయన ఆశయ సాధన కోసం కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. విప్లవ కళాకారులు విప్లవ రంగాల్లో కళా రంగాల్లో ఎన్ని ఆటుపోట్లను తట్టుకోనైనా నాయకత్వ స్థానానికి ఎదగచ్చనే అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఒక తరం తర్వాత మరొక తరానికి ఒక గొప్ప నాయకుడు ముందుకు నడిపిస్తారనే దృఢ సంకల్పంతోనే మనం ముందు చూపుతో అడుగులేయాలన్నారు. కళాకారుడు సమాజంలోని రుగ్మతలను ఏరి వేసే విధంగా తన గానంతో ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎదిరించడానికి కళా రంగం ఎంతో తోడ్పాటు నిస్తుందన్నారు. మన కళ, ప్రజాకళ, ప్రజల్లోకి తీసుకువెళ్లినప్పుడే బాధ్యత మనపై ఉందన్నారు.

మల్లి గాని నేను .... దొర జీవిత గాని నేను అంటూ విప్లవ సాహిత్యం గొప్పతనాన్ని తెలియజేశారు.







రోజురోజుకు సమాజంలో ప్రజలపై దాడులు జరుగుతున్నాయని సనాతన ధర్మం అంటూ హిందువులనురెచ్చగొడుతున్నారని వీటిని ఎదుర్కోవాలంటే అమరవీరులు బాటలోనే నడవాలన్నారు.

### అందెశ్రీ కి ఘన నివాళులు

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ప్రజల్లో చైతన్యాన్ని నింపి వెలుగును నింపారని అంత్యశ్రీని గుర్తు చేశారు. కవి రచయిత అయిన అందెశ్రీకి వర్ధంతి సభలో నాయకులు ఘన నివాళులర్పించారు. ఒక నిరుపేద పశువులు కాసే కుటుంబంలో ఆయన పుట్టాడని అలాంటి వ్యక్తి సమాజాన్ని అవగాహన చేసుకుని పాటల పుస్తకాన్ని రాసిన ఒక గొప్ప సామాజిక స్పృహ ఉన్న గొప్ప కళాకారుడు అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో పోరాటాలను ఎత్తిచూపుతూ అక్కడున్న దొరలను తిప్పి కొట్టిన వాటిపై ఆయన రచనలు ప్రభావితం చూపాయని తెలిపారు. ప్రజల కష్ట సుఖాలను పాటల రూపంలో తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. సమ సమాజం రావాలి దేశంలో దోపిడీ రాజ్యం పోవాలని అణువణువునా చావుతో బ్రతుకుతున్న విప్లవ కారులపై విచక్షణ రహితంగా విరుచుకుపడుతున్నారని , గిరిజనులకు న్యాయకత్వం వహిస్తున్న విప్లవకారులపై కాల్పులు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విప్లవద్యమంలో అసువులు బాసిన అమరవీరులను గుర్తు చేశారు. విప్లవకారుల ముందు ఇట్లర్ ఓడిపోయారని.. అందుకు నిదర్శనమే రష్యా ప్రజలు తిరుగుబాటు చేశారని తెలిపారు. పోలీసులు పత్రికలు సైకలాజికల్ గా భయాందోళనకు గురిచేసి యుద్ధాన్ని మొదలు పెట్టేసాయని తెలిపారు. గిరిజనుల పంట పొలాలను ధ్వంసం చేసి భయాందోళనకు గురి చేస్తున్నారని ప్రభుత్వం గిరిజనులపై చేస్తున్న దుర్మార్గాన్ని ఎదుర్కోవాలన్నారు. కామ్రేడ్ శేఖర్ బాబు అరుణోదయ నాయకుడే కాదు విప్లవ నాయకుడని కొనియాడారు. ఈ రాజ్యాన్ని ఎదుర్కోవాలని ధైర్యాన్ని ఈ ప్రజలకు కల్పించాలని విప్లవ పోరాటమే ప్రభుత్వాలకు పాలకులకు గుణపాఠం చెప్తాయన్నారు. విప్లవోద్యమానికి ప్రజా ఉద్యమానికి ఏ ప్రభుత్వమైనా తలవంచాల్సి తీరాల్సిందేనని.... కామ్రేడ్ రాంబాబు,కామ్రేడ్ శేఖర్ బాబు ఆశయాలను నెరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ కళాకారుల బృందం జంగం శీన, రాజేష్, ఎర్రిస్వామి, గంగాధర్, నాగలక్ష్మి, రత్నమ్మ, ముత్యాలు, యేసయ్య, అంజి. అరుణోదయ సంస్కృతిక కళాకారులు విప్లవ గీతాలను పాడారు. వర్ధంతి సభలో వీరు పాడిన గీతాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి.





ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయరాదు

**అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి**

**అర్జీలను నిర్ణీత గడువు లోపల పరిష్కరించాలి**

**భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి**

**పిజిఆర్ఎస్ లో 140 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డిఆర్ఓ రామునాయక్, ఎస్డిసిలు, డిఆర్డిఎ పీడి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఉండాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కరించి రీ ఓపెన్ కి తావు లేకుండా చూడాలన్నారు.

జిల్లాలో భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు.

ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అలా పరిష్కరించడం వల్ల ప్రజలకు అధికారులపై నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ ను కూడా ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తోందని ఈ విషయాన్ని అధికారులు గుర్తించి ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మాట్లాడాలన్నారు. ఇకనుంచి జిల్లా అధికారులు పిజిఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

**పిజిఆర్ఎస్ కార్యక్రమంలో స్వీకరించిన కొన్ని అర్జీలు**

నంద్యాల మండలం, కానాల గ్రామానికి చెందిన ఏ. మనోహర్ తమ కుమార్తె శృతి పుట్టుక నుండి కాళ్లు చేతులు పని చేయక మాటలు రాక మంచానికే పరిమితమై ఉంది. ఈమెకు ప్రస్తుతం 90 శాతం వికలాంగత్వంతో 6, వేల రూపాయలు పెన్షన్ వస్తుంది ఈ పెన్షన్ ను 15 వేలకు పెంచెదరని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. నంద్యాల జిల్లా, ఆత్మకూరులో ఉన్న సమీకృత ఇంటిగ్రేటెడ్ బాలల వసతి గృహం నందు విద్యార్థులకు సమయానికి భోజనం పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ పై కఠిన చర్ల తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా వేయడం జరిగిందని మొక్కజొన్నకు గిట్టిబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిరివెళ్ల మండలానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై140 అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**స్వర్ణ పంచాయతీలకు సంబంధించి 100% పన్ను వసూలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమం సందర్భంగా వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమాన్ని నవంబర్ 30వ తేదీ లోపల పూర్తి చేయాలన్నారు. ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమం జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని మండలాలన్నీ చాలా వెనుకబడి ఉన్నాయని హౌసింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలంటే తప్పకుండా ఈ సర్వే పూర్తి చేయాలన్నారు.ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు మండల ప్రత్యేక అధికారులు డి ఎల్ డి వో లు పంచాయతీరాజ్ ఎస్ ఈ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్వే పనులను పర్యవేక్షించాలన్నారు.జిల్లాలో స్వర్ణ పంచాయతీలకు సంబంధించి 2025-26, సంవత్సరానికి సంబంధించి వచ్చే మార్చి 31వ తేదీ లోపల పన్ను వసూలు చేయాల్సి ఉందన్నారు.నంద్యాల జిల్లాలో 3,14,652 ఇల్లకు సంబంధించి 10.51 కోట్లు పన్ను వసూలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం రూ. 9,74,000/- పన్ను వసూలు చేయడం జరిగిందని మిగతా మొత్తం పన్ను వసూలు చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు జూనియర్ అసిస్టెంట్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# గంగమ్మకు దశ విధ హారతులు





**మహానంది, నవంబర్ 17,( రిపబ్లిక్ న్యూస్)** మహానంది క్షేత్రంలో కార్తీక మాసం, చివరి సోమవారం సందర్భంగా కోనేరు వద్ద రాత్రి గంగమ్మకు దశ విధ హారతులు పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు చెండూరి రవిశంకర అవధాని, పండితులు, అర్చకులు ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజలు చేసి ఫల, తాంబూలాలు సమర్పించారు. గంగమ్మకు దశవిధ హారతులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఇచ్చారు. గంగాదేవికి సౌభాగ్య ద్రవ్యాలను సమర్పించి పూజలను వైభవంగా జరిపారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరు వద్ద నిర్వహించిన జల హారతి పూజ కార్యక్రమాలను మహానంది ఆలయానికి వచ్చిన భక్తులు తిలకిస్తూ ఓం మహా నందీశ్వరాయ నమః, శ్రీ కామేశ్వరి దేవి మాతాకీ జై అంటూ ప్రణమిల్లారు. ఆలయ ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మహా "నందీ" శ్వరుడికి ప్రదోషకాల అభిషేకం







**మహానంది, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలోని మహానందీశ్వర స్వామి గర్భాలయం ఎదురుగా ఉన్న శ్రీ నందీశ్వర స్వామికి బహుళ త్రయోదశి, మహాప్రదోషం సందర్భంగా సోమవారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ఆలయ ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, రఘు శర్మ , జనార్ధన శర్మ, పండితులు, అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు చేశారు. నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, వేదపండితులు అర్చకులు రఘు శర్మ, జనార్ధన శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రలో విషాద దుర్ఘటన దురదృష్టకరం

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** సౌదీ అరేబియా లో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన పై ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పవిత్ర ఉమ్రా యాత్ర లో భాగంగా, సౌది అరేబియాలోని మక్కా నగరం నుండి యాత్రికులతో బయలుదేరిన బస్సు, మదీనా నగరానికి 30 కి. మీ. దూరంలోని అల్ ముఫ్రిహాత్ ప్రాంతంలో డీజల్ ట్యాంకర్ ను ఢీ కొట్టడంవల్ల బస్సులోని 42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్రా యాత్ర విషాద దుర్ఘటన లో హైదరాబాద్ తో పాటు,పలు తెలంగాణ జిల్లాలకు చెందిన ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ఆ అల్లాహ్ వారికి స్వర్గ ప్రాప్తిని కల్గించాలని, వారి కుటుంబాలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# నంద్యాలలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రిఎన్.ఎమ్.డి. ఫరూక్





**నంద్యాల బ్యూరో, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల స్థానిక పాలకేంద్రం పక్కన ఉన్న మురారి కాటన్ మిల్ ప్రాంగణంలో, నంద్యాల పట్టణంలో రైతులకు ఉపశమనం కల్పించే దిశగా నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా పత్తి రైతులకు సరైన మద్దతు ధర లభించేలా ఈ కొనుగోలు కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. దళారుల వ్యవస్థను తొలగించి, పారదర్శకతతో కూడిన కొనుగోళ్లను ప్రోత్సహించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేరుగా కేంద్రంలో పత్తిని విక్రయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎమ్.డి. ఫయాజ్ , చాబోలు ఇలియాస్ ,బద్రి శెట్టి రవి, రంగ ప్రసాద్, జనసేన పబ్బతి రవి, విజయ గౌరీ, కాల్వ శీను, ధనుంజయ, డైరెక్టర్ మునియర్ ఖలీల్, మరియు నంద్యాల మార్కెట్ యార్డ్ అధికారులు, మిల్లు ఓనర్లు, స్థానిక రైతులు, మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాను కుష్ట వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 17,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాను కుష్ట వ్యాధి గ్రహీత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, తదితర అధికారులతో కలిసి జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... ఈనెల 17వ తేదీ నుంచి నవంబర్ 30 వరకు కుష్ట వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని వైద్యాధికారులు సిబ్బంది పకడ్బందీగా చేపట్టి జిల్లాను కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు.

కుష్ట వ్యాధి "మైకో బ్యాక్టీరియం లెప్రే" అను బ్యాక్టీరియా వలన వస్తుందన్నారు. ఈ క్రిములు తుమ్మడం, దగ్గడం వలన వ్యాప్తి చెందుతాయన్నారు. ఈ వ్యాధి లక్షణాలు కనిపించుటకు ఐదు నుంచి ఏడు సంవత్సరాలు పడుతుందన్నారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, పొడలు నొప్పి కూడిన నరములు, కాళ్లు లేదా చేతుల కండరాలలో బలహీనత, చేతులు, పాదాలు, నరములలో తిమ్మిర్లుగా అనిపించడం, నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో పాదాలలో ఉండటం వంటి లక్షణాలు ఉంటాయని ఈ వ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.

# జిల్లాలో డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ ను పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని తమ చామనందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా జూమ్ వీసీ ద్వారా డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ పై జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, ఐసిడిఎస్ పిడి, లతో డిస్టిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....డౌరీ ఇచ్చుకోవడం పుచ్చుకోవడం చట్టరీత్యా నేరమని జిల్లాలో డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ ను పక్కాగా పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.డౌరీ పైన ఎక్కడైనా నేరాలు జరిగినట్లయితే జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, లకు అరెస్టు చేయడం పెనాల్టీ వేయడం వంటి హక్కులు ఉంటాయన్నారు. డౌరీ కేసు కింద ఎవరైనా డౌరీ మర్డర్, డౌరీ డెత్ లు జరిగినట్లయితే బాధిత కుటుంబ సభ్యులకు 50,000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో డౌరీ నేరాలు హత్యలు పూర్తిగా నివారించేందుకు డౌరీ ప్రొహిబిషన్ యాక్టును పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డౌరీ యాక్ట్ కు సంబంధించిన పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మెదక్ లో ప్రభుత్వ వైద్య విద్యారంగానికి మరొక గొప్ప మైలురాయి

## శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ పట్టణంలోని పిల్లికొట్యాల శివారులో ప్రభుత్వ వైద్య కళాశాలకి శంకుస్థాపన భూమి సర్వే నెంబర్ 890లో, 20 ఎకరాల విస్తీర్ణభూమిలో, రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో, నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన జరిపారు. వైద్యరంగ అభివృద్ధికి ఇది ఓ చిరస్మరణీయ ఘట్టమని, జిల్లా విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం, వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు సహాయపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ: "ప్రభుత్వ ప్రాధినిధ్యంతో, సమగ్ర వైద్యసదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన వైద్య కళాశాలతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

ప్రాథమిక వైద్యంతో పాటు అత్యంత ప్రధానమైన వైద్య విద్యను అందించేలా మెడికల్ కళాశాలను రూపొందిస్తున్నామన్నారూ . ప్రతిభావంతులకు మెడికల్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. నూతనంగా నిర్మించనున్న వైద్య కళాశాల భవనాలు, అనుబంధ హాస్పిటల్ ఆధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణాలు చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపర్డెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, ఎంసీఏ హెచ్ ఓ డి రాజశ్రీ, వివిధ,ప్రొఫెసర్లు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.

# రాయికల్ శివాలయం రెండో వార్డులో సీసీ రోడ్డు నిర్మించండి

## -మున్సిపల్ మేనేజర్ వెంకటి కి వినతి పత్రం



**రాయికల్ పట్టణం, నవంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణము శివాలయం వాడలో సీసీ రోడ్డు నిర్మించాలని 2 వార్డ్ ప్రజలు మున్సిపల్ మేనేజర్ బాపూరాపు వెంకట్ కు ఇచ్చిన వినతిపాత్రములో కోరారు మాజీ చైర్మన్కు కమిషనర్ కు ఎన్నోసార్లు వినీతపత్రం ఇచ్చిన పట్టించుకోవడంలేదని వర్షాకాలంలో రోడ్డు గుంతలు ఏర్పడి బురదమయము అయితుందని పిల్లలు పెద్దలు నడవలేకపోతున్నామని వెంటనే నిర్మించాలని రోడ్డు విషయాల్లో మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే నిర్మించాలని రెండోవార్డు సభ్యులు ప్రజలు కోరుతున్నారు పూర్వం ఇచ్చిన వినతిపత్రముల కు స్పందన లేకపోవడంతో మళ్లీ వినతిపత్రం ఇస్తున్నామని మా ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం మేము పలుమార్లు మున్సిపాలిటీ వినతిపత్రాలు సమర్పించాము వర్షాల సమయంలో మట్టి గుంతలు ఏర్పడి ప్రజలు ఎన్నోసార్లు పడ్డారని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు తప్పనిసరి మా ప్రాంతాన్ని మున్సిపల్ అధికారులు పర్యటించి మాకు సిసి రోడ్డు నుంచి నిర్మించాలని కోరుతున్నాను ఇ కార్యక్రమం లొ లక్ష్మీనారాయణ శంకర్ రవి జలజ లక్ష్మి రాధ గంగు తదితరులు పాల్గొన్నారు

# పొగమంచు తీవ్రత దృష్ట్యా వాహనాలను నెమ్మదిగా జాగ్రత్తగా డ్రైవ్ చేయండి

## -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**రాయికల్ పట్టణం, నవంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం శీతాకాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ఉదయం మరియు రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు అధికంగా ఏర్పడుతోంది దీనివల్ల ముందున్న వాహనాలు స్పష్టంగా కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో రాయికల్ ఎస్సై సుదీర్ రావు తెలిపారు
ఈ నేపథ్యంలో అన్ని వాహనదారులు తప్పనిసరిగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని
వాహనదారులకు ప్రజలకు పోలీసుల సూచనలు
పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహన వేగం తగ్గించుకోవాలి ఆవశ్యకమైతే రోడ్డు పక్కకు ఆపి పరిస్థితి మెరుగుపడిన తర్వాతే ప్రయాణం కొనసాగించాలి
హెడ్‌లైట్లు ఫాగ్‌లైట్లు ఆన్ చేసి ప్రయాణించాలి హెడ్‌లైట్లు హై–బీమ్‌లో పెట్టకుండా లో–బీమ్‌లో ఉపయోగించాలి
ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి ఆకస్మికంగా బ్రేక్ వేయడం ప్రమాదాలకు దారితీస్తుంది
పొగమంచు ఉన్నప్పుడు ఓవర్‌టేక్ చేయడం అత్యంత ప్రమాదకరం ఎదురుగా లేదా పక్కన ఉన్న వాహనాలు స్పష్టంగా కనిపించనందున ఓవర్‌టేక్ ప్రయత్నాలు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు పొగమంచు అధికంగా ఉన్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయకండి ఒకవేళ రోడ్డు పక్కన పార్క్ చేయాల్సి వస్తే ఇండికేటర్లను ఆన్ చేయాలి రోడ్ బే పెట్రోల్ బంక్ వంటి సురక్షిత ప్రదేశాల్లో ఆగడం మంచిది
రోడ్డుపై జీబ్రా లైన్లు సైన్‌బోర్డులు కనిపించకపోవచ్చని గుర్తుంచుకొని అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి
బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్ కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించాలి
పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి అవసరమైతే వాహనాలు పూర్తిగా ఆగేవరకు వేచి ఉండాలి హైవేలపై ప్రయాణించే వారు ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని బయలుదేరాలి
బస్సులు లారీలుఆటోలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలని శీతాకాల రాత్రుల్లో పొగమంచు వల్ల దృష్టి తగ్గడం సహజం కానీ ప్రమాదాలు మాత్రం మన జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు అని ప్రతి డ్రైవర్ ఓర్పు, అప్రమత్తత, నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చు అని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పి సూచించారు.

## భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలకు 2005-2006 పూర్వ విద్యార్థుల చేయూత



**రాయికల్ పట్టణం,నవంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు విద్యార్థుల భోజన హాల్ తలుపులు లేవని తెలుసుకొని రెండు ఇనుప తలుపులు చేయించి ఆదర్శంగా నిలిచారు వీరిని ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణి అభినందించారుకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తీగల విష్ణు వెంకట కృష్ణ విజయ్ వెంకటేష్ బాబాఖాన్ పాఠశాల మాజీ యాజమాన్య కమిటీ చైర్మెన్ జక్కుల రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య వేణు సంజయ్ శంకరయ్య రాజగోపాల్ సురేష్ హుస్సేన్ వంశీ కమారుద్దీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర విభాగంలో

# రాయికల్ డాక్టర్ పడాల తిరుపతి రచించిన పుస్తకావిష్కరణ

### -బి ఎస్ సి ఫస్ట్ సెమిస్టర్ బోటనీ పుస్తకం విడుదల కార్యక్రమం




**రాయికల్ పట్టణం, నవంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**
కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి బోటనీ విభాగం ఆధ్వర్యంలో మైక్రో బియల్ డైవర్సిటీ మరియు ఎర్లీ ల్యాండ్ ప్లాంట్స్ అనే శీర్షికతో బి.ఎస్.సి. ఫస్ట్ సెమిస్టర్‌కు సంబంధించిన బోటనీ పుస్తకాన్ని ఘనంగా విడుదల చేశారు ఈ పుస్తకానికి సంపాదకులు శాస్త్రీ తడూరి రచయిత రాయికల్ డాక్టర్ పడాల తిరుపతి కాగా దీన్ని డిఎల్పీ పబ్లికేషన్ మీరట్ ఉత్తరప్రదేశ్ నుండి ప్రచురించారు
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. మాధురి మరియు ప్రచురణాధికారి శ్రీ అశోక్ కుమార్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారుఈ కార్యక్రమాన్ని బోటనీ విభాగాధిపతి డా. తిరుకొవెల శ్రీనివాస్ సారథ్యంలో నిర్వహించారు కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు డా. రాధాకృష్ణ డా. పడాల తిరుపతి ఎం.డి. తాహెర్ హుస్సైన్ శ్రీమతి కళాజ్యోతి డా. బూంగా తిరుపతి శ్రీ తజుద్దీన్ శ్రీమతి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా అతిథులు పుస్తక రచయిత మరియు సంపాదకులను అభినందిస్తూ విద్యార్థుల ప్రయోజనార్థం ఇలాంటి విశిష్ట గ్రంథాలు మరిన్ని వెలువడాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో యాలాల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

## జాతీయస్థాయి క్రీడా పోటీలకు పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక









**యాలాల..నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్).** వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల బృందం మరియు పాఠశాల పీ. డి. రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 15మరియు 16తేదీలలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన పోటీలలో యాలాల లోనీ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాలాల విద్యార్థులు 5గురు విద్యార్థులు ఎంపికయ్యారు. దీనిలో శివకుమార్ బాలుర –14 సంవత్సరాలలోపు డిస్కస్ త్రో విభాగం లో 38.75 మీటర్స్ వేసి ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. అలాగే 17 సంవత్సరాల లోపు బాలుర 3000మీటర్ రన్నింగ్ విభాగంలో సాయికిరణ్ ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
వీరు త్వరలో జరిగే అఖిల భారత స్థాయిలో జరుగు పోటీలకు అర్హత సాధించారు ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో వీరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గాజుల సిద్రామేశ్వర్ మాట్లాడుతూ పాఠశాలకు ఇది ఎంతో గౌరవ దాయక మైన సందర్భం గ్రామీణప్రాంతము నుండి నేషనల్ గేమ్స్ కు ఎంపిక కావడం చాలా గర్వకారణం అని అన్నారు గత సంవత్సర కాలంగా అబ్బాయిలు పడ్డ శ్రమ కు ఫలితం దక్కిందని శ్రమ పట్టుదల గెలవాలనే కాంక్ష తో ముందుకు సాగితే సాధించలేనిది లేదని కొనియాడారు. అలాగే వారి తల్లిదండ్రులు కల్పించే అరకొర వసతుల తో కూడా ఈ స్థాయిలో రాణించడం ప్రశంసనీయమని అన్నారు సాయి కిరణ్ గారి తండ్రి వెంకటయ్య గారు మాట్లాడుతూ తాను ఇదే పాఠశాల లో చదువుకున్నానని తన కుమారుడు నేషనల్ లెవెల్ లో రెండవ స్థానం లో రాణించడం దీనివెనుక పీ. డీ. రాజశేఖర్ యొక్క కృషి ఎంతో ఉన్నదని కొనియాడారు . అలాగే శివకుమార్ తండ్రి గోర్యా నాయక్ మాట్లాడుతూ తన తనయుడు నేషనల్ లెవెల్ లో మొదటి స్థానం నిలవడం పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం పీ. డీ
రాజశేఖర్ సార్ నేర్పిన మెళకువలు చాలా దోహద పడ్డాయని వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, ప్రతిరోజూ సమయంలేదని భావించకుండా శ్రమించి, క్రమబద్ధమైన శిక్షణ, ప్రోత్సాహం, మార్గదర్శనం అందించిన ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ సేవలు ప్రశంసనీయమైనవని ఉపాధ్యాయులు:, విద్యార్థులు వారి తల్లి దండ్రులు కొనియాడారు . గ్రామీణ ప్రాంతానికి చెందిన యాలాల పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయికి కెళ్లడం, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం ఆయన కృషికి ప్రతీక అని అందరూ కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్,రవీంద్రనాథ్, అర్చన,భ్రమరాంబ,అరుణ తదితరులు పాల్గొన్నారు

# విజయవాడ ఓపెన్ కరాటే 2025 : నందిగామ శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని శ్రీ చైతన్య విద్యార్థులు విజయవాడలో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 లో అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. పలు కేటగిరీలలో మెడల్స్ సాధించి, తమ స్కూల్ గౌరవాన్ని పెంచారు. విద్యార్థుల కృషి, నిబద్ధతను గుర్తించి, ప్రిన్సిపాల్ రమేష్ పవారి అభినందనలు తెలిపారు. ఆయన విద్యార్థుల విజయాన్ని ప్రోత్సహిస్తూ, క్రీడా ప్రాతినిధ్యం కూడా అంతకన్నా ముఖ్యమని అన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి



**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** భీమారం మండలం మోత్కురావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాయిల్ల మల్లేష్ అన్న రాయిల్ల శివయ్య మరణించగా, గొల్లపల్లి వెంకటేష్ గారి తండ్రి గంగరాజం మరిణించగా, మన్నెగూడెం గ్రామానికి చెందిన గండికోట రాజేష్ కు కాలు ఆపరేషన్ కాగా సోమవారం భీమారం మండల కాంగ్రెస్ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగిరెడ్డి నరేష్ రెడ్డి వెంట నీరటీ మల్లేశం, ప్యాట నారాయణ, దుంపేట లక్ష్మి నర్సయ్య, భుమల్ల మహేష్, గంగరాజం, బొడ్డు దామోదర్, జంగపెల్లి విక్రమ్, బైకం రాజేష్, బోయినీ రాకేష్, బోయినీ రాజేశం, గంగారం తదిరులు ఉన్నారు.

# భీమారం మండల గ్రామాల్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు






**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** బాల్యవివాహాలు లేని భారతదేశమే లక్ష్యంగా బేటి బచావో..బేటి పడావో ప్రోగ్రాంలో భాగంగా సోమవారం భీమారం మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోత్కురావుపేట, రాజలింగంపేట్, పసునూరు, దేశాయిపేట, మన్నెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగంపేట గ్రామాలలో బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందులు, భవిష్యత్తులో వారు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, కుటుంబ వ్యవస్థలో బాలికలకు కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించారు. అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని, అబ్బాయిల వివాహ వయస్సు 21 సంవత్సరాలు నిండి ఉండాలని, లేనిపక్షంలో ఆ పెళ్ళికి హాజరైన ప్రతి ఒక్కరు కూడా శిక్షకు అర్హులని, రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా కూడా విధించడం జరుగుతుందని, తెలిపారు. సమాజంలో బాలికలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు హెల్ప్ లైన్ నెంబర్స్ కు కాల్ చేసి వాళ్ళ సమస్య పరిష్కరించుకోవాలని వారికి వివరించారు. గ్రామపంచాయతీ ఆవరణలో స్టిక్కర్స్ పేస్ట్ చేయడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 దివ్యాంగులు, వయోవృద్ధులకు టోల్ ఫ్రీ నెంబర్స్ 14567 కూడా వారికి వివరించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో అంగన్వాడి సూపర్వైజర్స్ షైనీ, భాగ్యలక్ష్మి, సఖి కేంద్రం నుండి గౌతమి ,శారద, చైల్డ్ లైన్ కోఆర్డినెటర్ శ్రావణ్, సహాయ ఎన్జీవో నుండి శ్యామల, లత, పంచాయతీ కార్యదర్సులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, ఆశాలు, హెల్త్ సూపర్వైజర్లు, గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిరోధక చట్టంపై విద్యార్థులకు అవగాహన




**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం బాల్య వివాహాల నిరోధక చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు లోపు అమ్మాయిలకు, 21 లోపు అమ్మాయిలకు వివాహం జరిపితే కాల్ 1098 కు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల్య శిశు సంక్షేమ చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ శ్రవణ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి, కార్యదర్శి లక్ష్మి, సహాయ వెల్పర్ కౌన్సిలర్ లత, హై స్కూల్ హెచ్ ఎం జవ్వాజి అశోక్, స్కూల్ చైర్మెన్ సరోజన, సామాజిక సేవకులు చెక్కపెల్లి రఘు, అంగడివాడిలు మంజుల, రాణి, శ్యామల, ఆశ వర్కర్ సంధ్య, కారోవర్ వనిత, మహిళ లీడర్స్ రజిత, లత, లావణ్య, సరిత, మానస, కళ, లక్ష్మి, అశోక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం సందర్భంగా స్వాములకు అన్నసంతర్పణ




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్17: (రిపబ్లిక్ న్యూస్)**పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో కార్తిక సోమవారం సందర్భంగా అయ్యప్ప, శివమాల ధారణ చేసిన స్వాములకు అన్నసంత ర్పణ కార్యక్రమంనిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఆయన సతీమణి సామినేని విమలభాను ప్రారం భించారు. స్వాములకు నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన నేత గాదెల రామారావు కుమార్తె వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న సామినేని విమలభాను




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామానికి చెందిన జనసేన నాయకులు గాదెల రామారావు కుమార్తె వివాహం సందర్భంగా వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి సామినేనివిమలభాను పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబసభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డును పని చేయించాలి

## నవంబర్ 20న ధర్నాచౌక్‌లో బిల్డింగ్ వర్కర్స్ ధర్నా - ఎన్‌టీఆర్ జిల్లా సిఐటియు యూనియన్ పిలుపు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 17: (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పనిచేయించి నిలిపి వేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 20న విజయవాడ అలంకార్ సెంటర్ సమీపంలోని ధర్నాచౌక్‌లో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు ప్రకటించారు. ఈ మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బిల్డింగ్ %ఽ% పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భం గా యూనియన్ నాయకులు పతి హరిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.గోపాల్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డుపై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**సెప్టెంబర్ 15 ధర్నా - అమలు కాని హామీలు**

సెప్టెంబర్ 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నా అనంతరం, కమిషనర్ స్వయంగా ధర్నా స్థలానికి వచ్చి వెల్ఫేర్ బోర్డును పనిచేయిస్తా మని, సంక్షేమ పథకాలను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. నెలరోజులు సమయం కోరినప్ప టికీ నేటి వరకూ హామీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు నవంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**25 లక్షల కార్మికులకు నష్టం**

రాష్ట్రంలో 25 లక్షలకుపైగా నిర్మాణ కార్మికులు పనిచేస్తుం డగా, వెల్ఫేర్ బోర్డులో 18 లక్షల మంది నమోదు అయినట్టు నాయకులు వివరించారు.
2009 నుంచి 2019 వరకు అనేక సంక్షేమ పథకాలు



అమలవుతున్నప్పటికీ, వైఎస్సాఆర్సిపి ప్రభుత్వం జారీ చేసిన మెమో 1214 కారణంగా ఆ పథకాలు పూర్తిగా నిలిచి పోయాయని తెలిపారు. వెల్ఫేర్ బోర్డు ఖాతాల్లో వేల కోట్ల నిధులు ఉన్నప్పటికీ, ఒక్క రూపాయి కూడా కార్మికులకు చేరకపోవడం తీవ్రమైన అన్యాయమని అన్నారు. ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలు కర్ణాటకలో కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ లు, తమిళనాడులో ప్రమాద మరణాలపై రూ.10 లక్షల పరిహారం, హర్యానాలో మహిళ ల కోసం కుట్టు యంత్రాల పంపిణీ వంటి పథకాలు కొనసాగుతున్నాయని వివరించారు. మన రాష్ట్రంలో మాత్రమే సంక్షేమ పథకాలు నిలిచిపోవడం విచారకరమని విమర్శించారు.

**టిడిపి హామీ ఏమైంది?**

ఎన్నికల ముందు వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొన్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినా, ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని నాయకులు ఆక్షేపించారు. నానా విన్నపాలు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవ డం బాధాకరమని తెలిపారు. వెల్ఫేర్ బోర్డు పథకాలు అమలు చేస్తే ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, నిర్ణయం తీసుకుంటే లక్షలాది కార్మికులకు మేలు జరుగుతుందని వారు అన్నారు. 20న ధర్నాకు భారీగా తరలిరండి ం యూనియన్ పిలుపు మెమో 1214 రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని, సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 20న జరిగే ధర్నాచౌక్ ధర్నాను విజయం సాధించాల్సి న అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారుడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెయింటింగ్ వర్కర్ యూనియన్ నాయకులుగులాబ్ దస్తగిరి బాజి (అధ్యక్షులు), కొరగంటి ఆనందరావు (కోశాధికారి), మందా స్వామి, కమాదుల నాగరాజు (ఉపాధ్యక్షులు), కొండ్ర కోండ రాము, కామా రమేష్ బాబు (సహాయ కార్యదర్శులు), షేక్ అలీల్ పాసా, పుప్పాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఐఐ సమ్మిట్‌తో ఏపీకి పెట్టుబడుల వెల్లువ

# రాష్ట్రాన్ని ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చుతున్న చంద్రబాబు

### -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
విశాఖపట్టణం: రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేం దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అమోఘమైందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. విశాఖలో జరిగిన రెండు రోజుల సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్ర భవిష్యత్తు కొత్త దిశగా పయనించబోతోందని ఆమె తెలిపారు. సోమవారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎంపీతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాతో కలిసి ఆమె మాట్లాడారు. సౌమ్య మాట్లాడుతూ సమ్మిట్‌లో 613 ఒప్పందాలు కుదిరి మొత్తం ?13.25 లక్షల కోట్లపెట్టుబడులు ప్రకటించబడినట్లు తెలిపారు. వీటి ద్వారా 16 లక్షల మందికి ఉద్యోగావకాశాలు సృష్టించ బడనున్నాయని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర



ప్రభుత్వం కల్పిస్తున్న సులభ వాతావరణం, భౌగోళిక విశిష్టత లను పరిశ్రమాధిపతులు అభి నందిస్తున్నారని వెల్లడించారు. %CRDA%, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ తదితర కీలక విభాగాల్లో భారీగా ఒప్పందాలు కుదిరినట్లు ఆమె వివరించారు. ప్రాంతాల వారీగా పెట్టుబడుల పంపిణీపై మాట్లాడిన ఆమె రాయలసీమలో రెన్యూవబుల్ మాన్యుఫ్యాక్చరింగ్, కోస్తాంధ్రలో క్వాంటం, పెట్రో, ఆక్వా, పోర్ట్ ఆధారిత రంగాలు, ఉత్తరాంధ్ర%–%విశాఖలో ఐటీ,



ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో గణనీయమైన పెట్టుబడులు ప్రవహిస్తున్నాయని తెలిపారు.
భవిష్యత్తులో ప్రతి నియోజక వర్గంలో ఒక ఎంఎస్‌ఎంఈ పార్కు స్థాపించి "ఇంటికొక పారిశ్రామికవేత్త" లక్ష్యాన్ని చేరు కునేందుకు ప్రభుత్వం ముంద డుగులు వేస్తోందని ఆమె చెప్పింది. గతంలో జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి ఐటీ దిగ్గజాలను హైదరాబాద్‌కు తీసుకువచ్చిన చంద్రబాబు నాయుడు, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రధాన పరిశ్రమలను నెలకొల్పి మరోసారి చరిత్ర సృష్టించ బోతున్నారని పేర్కొన్నారు.

## ఎన్‌టీఆర్ జిల్లాలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 5 ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించ బడతాయి.
తేదీలు . ప్రదేశాలు :నవంబర్ 18: విజయవాడ అర్బన్ –ఎంకే బేగ్ హైస్కూల్
నవంబర్ 19: మైలవరం – లక్కిరెడ్డి హనిమిరెడ్డి హైస్కూల్ నవంబర్ 20: తిరువూరు నియోజకవర్గం – కంభంపాడు హైస్కూల్ నవంబర్ 21: నందిగామ హైస్కూల్
నవంబర్ 22: జగ్గయ్యపేట నియోజకవర్గం–చిల్లకల్లు హైస్కూల్
అర్హత :18 ఏళ్ల లోపు ఉండాలిప్రత్యేక అవసరాల ధృవపత్రం ఉండాలి.పాఠశాలల్లో నమోదు చేయ బడినవారు విద్యార్థులు తమ నియోజకవర్గ భవిత కేంద్రాల %IERêP% కేంద్రాలతో సంప్రదించి, ధృవీకరణ పత్రాలతో పేర్లను నమోదు చేయించుకోవచ్చు.

## ఎన్‌టీఆర్ జిల్లాలో సివిల్స్ ప్రిలిమ్స్‌కు ఉచిత కోచింగ్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్)**
ప్రకటన ముఖ్యాంశాలు :1. రాష్ట్ర వెనుకబడ్డ తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు, యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్కు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుంది. 2. అర్హత: ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన %బీఇ, ఎాఇ, ఎా% అభ్యర్థులు.
3. దరఖాస్తు విధానం :బయోడేటా రెండు ఫోటోలువిద్యా, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల నకలు (అటెస్టేషన్ చేయించాలి)ఈ డాక్యుమెంట్లను నేరుగా జిల్లా వెనుకబడ్డ తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి, అశోకనగర్, పందిరిపుర్రం, రోడ్డు నం.8, విజయవాడ–520007 లో నవంబర్ 25, 2025 నాటికి అందించాలి. 4. అభ్యర్థులు స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేయబడతారు. 5. ఎంపికైన అభ్యర్థులకు గొల్లపూడి %బీఇ% భవన్‌లో శిక్షణ ఇవ్వబడుతుంది. 6. శిక్షణ సమయంలో ఉచిత బస్, వసతి సౌకర్యాలు కల్పించబడతాయి. 7. అదనపు సమాచారం కోసం ఈ నంబర్లలో సంప్రదించవచ్చు: 99668 4993786888 55255 95050 94349

## పేదల కోసం స్వంత ఇళ్ల కల నిజం

### -శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
పథకం: పీఎం ఆవాస్ యోజన (%భాహా%) 2.0 పెనుగంచిప్రోలు టౌన్‌లో 59 గృహాల నియామక పత్రాలు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లబ్ధిదారులకు అందజేశారు.

**ఎమ్మెల్యే వ్యాఖ్యలు :**
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి పేద కుటుంబం ఆనందాన్ని పొందాలని లక్ష్యంగా ఉంచి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.
59 ఇళ్ల మంజూరు పేదల సంక్షేమానికి ప్రభుత్వం చూపిస్తున్న కట్టుబాటు అని తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం:**
కేంద్ర ప్రభుత్వం: ?1,50,000రాష్ట్ర ప్రభుత్వం: ?1,00,000ఎంజిఎన్ఆర్ఈజిఎ ద్వారా: ?27,000 (స్వయంగా ఇల్లు కట్టుకునే వారికి)ఎస్సిఎం%–%ఐ హెచ్ ఐ హెచ్ ఎస్: ?12,000 (టాయిలెట్ నిర్మాణానికి)
ప్రోగ్రామ్‌లో పాల్గొన్న ప్రముఖులు: పెనుగంచిప్రోలు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, సొసైటీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, వేగినేటి గోపాలకృష్ణ, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, కొత్తపల్లి సతీష్, చుంచు రమేష్, నల్లపనేని కొండ, కర్ల నాగేశ్వర రావు, కాకాని శ్రీనివాసరావు, ముండ్లపాటి ప్రసాదరావు మాస్టారు, మహమ్మద్ ఆజాద్, ముండ్లపాడు ప్రభాకర్, మాదినేని వెంకటరావు, కర్ల కోటేశ్వరి, కొల్లిపాక బ్రహ్మం, కల్లూరి శ్రీవాణి, నల్లమోలు రాంప్రసాద్, నూతలపాటి కృష్ణ, ముండ్లపాటి రాము, పెనుగొండ రామారావు, కంభం చిరంజీవి, దొడ్డ కొండ, గజ్జి శివ, గుగులోతు రమేష్, లబ్ధిదారులు మరియు ఇతరులు.

## చందర్లపాడులో అయ్యప్ప మాలదారులకు అన్నదానం,



**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు గ్రామంలో అయ్యప్ప మాలదారుల కోసం సద్ది (అన్నదానం) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మరియు ఎంఎల్‌సి అరుణ్ కుమార్ పాల్గొన్నారు. చందర్లపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఈ పవిత్ర కార్యక్రమంలో హాజరై మాలదారులకు ఆధ్యాత్మికంగా మరియు సాంఘికంగా మద్దతు అందించారు. ఈ కార్యక్రమం గ్రామస్తులందరికి ఆనందాన్ని నింపిన ఘన సంఘటనగా నిలిచింది.

## రెవెన్యూ సేవలపై ప్రత్యేక దృష్టి - పీజీఆర్ఎస్‌లో 160 అర్జీలు స్వీకరణ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**



ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ సోమవారం స్థానిక కలెక్టరేట్లో మీకోసం వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి వచ్చిన 160 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంలో ఆయన అధికారులకు మరియు పాఠకులకు కొన్ని ముఖ్యమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రధాన దృష్టి: రెవెన్యూ శాఖ సేవలపై, ముఖ్యంగా పట్టాదారు పాస్ పుస్తకాలు మరియు మ్యుటేషన్ల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. పీజీఆర్ఎస్ పనితీరు: అర్జీలు నిర్దిష్ట సమయానికి నాణ్యంగా పరిష్కరించాలి. ఫ్లోచార్టు ప్రకారం దరఖాస్తులు గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా ప్రారంభ మవుతాయి. పారదర్శకత: అన్ని ప్రక్రియలు అవినీతికి అవకాశమే లేకుండా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి. **అర్జీల వివరాలు :మొత్తం: 160** రెవెన్యూ శాఖ – 50, పోలీస్ శాఖ - 23, పంచాయతీరాజ్ – 12, పురపాలక శాఖ %– 11, ఐఅఅ ఽ% విద్య – 9, ఆరోగ్య శాఖ – 6, సర్వే – 4, విద్యుత్ – 4, కళాశాల విద్య – 3, గృహ నిర్మాణం – 2, %ఇఇఇఇఇ% 2, ఇతర శాఖలు – 12సభలో డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, జడ్పీ సీఈవో కే.కన్నమ నాయుడు, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం లోని తిరుమలగిరి గ్రామంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%ఐఐ×%) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే తాతయ్య, పత్తి విక్రయ సమయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందు లను గుర్తు చేసి, రైతుల విజ్ఞప్తి మేరకు సంబంధిత మంత్రి కింజరపు అచ్చం నాయుడితో చర్చించి పత్తి ధరను రూ.8110 గా నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తాజా ఏర్పాట్ల ద్వారా రైతులు దళారులు లేకుండా, పూర్తి పారదర్శకతతో, ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ధరకు పత్తిని విక్రయించవచ్చు. గతంలో సీసీఐ వద్ద పత్తి అమ్మడానికి రైతులు గుంటూరు వరకు వెళ్ళాల్సి ఉండేది. ఈ సమస్యను పరిష్కరించడానికి, %ఆ%2 కేటగిరీని %ఆ%1 గా మార్పు చేయడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గించబడగా, రైతుల సమయాన్ని ఆదా చేయడం సాధ్యమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొరివి సత్యనారాయణ ప్రసాద్, %ఐఐ% కెనాల్ వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు, దర్శి విజయ నరసింహారావు, గుమ్మ మధు, గంధ కిషోర్, మరియు రైతులు పాల్గొన్నారు. రైతులు ఎమ్మెల్యే తాతయ్య మరియు కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# చలి తీవ్రతను తట్టుకోలేక

## స్వెటర్ల షాపులకు బారులు తీరిన జనం



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)** ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట పట్టణంలో మధ్యప్రదేశ్ కు చెందిన అర్జున్ అంటూ కరణ్ మంగీలాల్ అనే యువకులు గత 8 సంవత్సరాల జోగిపేట పట్టణంలో స్వెటర్లు బెడ్ షీట్ మంకీ టోపీ పిల్లలకు సంబంధించిన ఎయిర్ ఫోన్ చబ్లేక లాంటి అనేక రకాలైన చలి



తీవ్రత నుంచి తట్టుకునేలా జోగిపేట పట్టణంలో రోడ్డుపై టాపర్లతో షాపు లాగా అలంకరించుకొని వాటిలో అనేక రకాల చలి తీవ్రత నుంచి కాపాడుకునే వస్తువులను అమ్ముతున్నారు గత వారం రోజుల నుంచి చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు షాపుల వద్దకు జనం పెద్ద ఎత్తున రావడం జరుగుతుంది ప్రజలు వస్తున్న సందర్భంలో ఆ షాపు నిర్వహిస్తున్న యాజమాన్యం ప్రజలకు అనుకూలమైనటువంటి ధరలలో బెడ్ షీట్ 350 మంకీ టోపీ 120 ఇయర్ ఫోన్ చబ్లేక 150 బెడ్ షీట్ సింగల్ పి స్100 ఇలా సరసమైన ధరలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డుపై క్రమశిక్షణతో ఒక సైడ్ పక్కన నిలబెట్టి అమ్మడం జరుగుతా ఉంది ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి మా దగ్గర ఉన్నటువంటి చలి తీవ్రతకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేస్తుంటే వస్తువులను కొనుగోలు చేస్తున్న ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు

## NSS క్యాంపులో 2వ భాగంగా ఈరోజు వ్యక్తిత వికాస తరగతులలో NSS రాష్ట్ర గీత్ అలాపనను నేర్పించారు.





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17( రిపబ్లిక్ న్యూస్)**"ఈ సమాజం కోసం ఈ దేశం కోసం నివు NSS వాలంటీర్ చేయాల్సిన అంశాలు జూనియర్ లెక్చరర్ టీ.దేవదాస్ తెలియజేశారు.అదే విధంగా క్యాంపులో భాగంగా శ్రమదానం మరియు గ్రామంలో ప్రతి ఇంటి సర్వే నిర్వహించి ఆ ఇంటిలోని ఆర్థిక సామాజిక విద్య అంశాలు సమస్యలు తీసుకున్నారు.సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి స్టికర్ అతికించారు..ఈ సర్వేలో తెలుసుకున్న అంశాల మీద రేపటి నుండి రాత్రి 7గంటల నుంచి 9 గంటల వరకు ఆట పాటల ద్వారా సబకార్యక్రమలు నిర్వహిస్తారు.అని NSS జులకంటి శ్రీనివాస్ తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన పిఆర్బీఎం కళాశాల విద్యార్థి

**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో పిఆర్బీఎం జూనియర్ కళాశాల విద్యార్థి జి.ధనుష్ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి మొదటి బహుమతి సాధించాడు. అత్యుత్తమ శైలి, చురుకుదనం, క్రీడాస్ఫూర్తితో అందర్నీ ఆకట్టుకున్న ధనుష్, ఈ విజయంతో జిల్లా చాంపియన్‌షిప్‌ను తన ఖాతాలో వేసుకొని, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అర్హతను సంపాదించాడు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ధనుష్ సాధించిన ఈ విజయం విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభకు నిదర్శనమని, చదువుతో పాటు క్రీడల్లో కూడా





సమానంగా రాణించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి కల్పించడమే పిఆర్బీఎం జూనియర్ కాలేజ్ లక్ష్యమని, ఈ తరహా విజయాలు సంస్థ ప్రతిష్టను మరింత పెంచుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ధనుష్‌కు ప్రత్యేక సన్మానం చేసి, అతని తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలను సాధించాలని కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధనుష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కౌమార దశ పిల్లల ప్రవర్తన మార్పు పై ప్రత్యేక కౌన్సిలింగ్ పై నెలరోజుల స్పెషల్ డ్రైవ్

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17( రిపబ్లిక్ న్యూస్ )**రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు ( 14 నవంబర్ నుంచి...14 డిసెంబర్ వరకు ) స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన, ఆరోగ్యం పై అవగాహన ,అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన, ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు. కౌమార దశ పిల్లల్లో భయం , వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలో నే మొట్టమొదటిసారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశం గా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం గ్రౌండింగ్ కావాలి ఇండ్ల నిర్మాణం పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్)** నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తి కావాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుటేక్మాల్ మండలంలో పర్యటించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద...సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముందుగా... అన్ని గ్రామాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సుమారు 55 కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపు పూర్తి అయిందన్నారు.2,439 ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేశారని,944 గోడలు పూర్తి చేశారని,673 స్లాబుల స్థాయిలో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 24 ఇండ్ల



నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ఇప్పటికీ 15 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందన్నారు.నిరుపేదలకు పక్కా ఇల్లు ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందని జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పురోగతి వేగం పెంచాలన్నారు.మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చే పట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయి లోకి వెళ్లి లబ్ధిదారుల తో మాట్లాడి వారి సమస్య లు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు . ఇందిరమ్మ



ఇండ్లు మంజూరు అయ్యి ఎవరైనా ఇంకా మొదలు పెట్టని వారి ఇండ్లు రద్దు చేసి ,అవసరం ఉన్న లబ్ధి దారులకు ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.
మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి... వారి సమస్య లను తెలుసుకొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కోరుట్ల పట్టణ, మండల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం 7,98,000/- (ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల రూపాయల) విలువ గల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ.. కే.సీ.ఆర్ సంకల్పంతో తెలంగాణలో జరిగిన విప్లవాత్మక మార్పులు ఈరోజు ప్రతి ఇంటికీ చేరినాయన్నారు. కే.సీ.ఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పేద ప్రజల జీవన ప్రమాణాలను మార్చే పథకాలను ప్రవేశపెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని గుర్తుచేశారు. మాత%-%శిశు మరణాలను తగ్గించడానికి పౌష్టికాహార (న్యూట్రిషన్) కిట్లు ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శమన్నారు. ఆ



పథకాన్ని ఇప్పుడు ప్రభుత్వం నిలిపివేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. తాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందింది బీఆర్ఎస్ పాలన వల్లేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ జీడీపీ దేశంలో అగ్రస్థానానికి చేరిందని, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపింది కే.సీ.ఆర్ నాయకత్వమేనని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చిన రెసిడెన్షియల్ స్కూళ్లు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన 200 మైనారిటీ గురుకులాలు బీఆర్ఎస్ హయాంలోనే స్థాపించబడ్డాయని చెప్పారు. అంతేకాక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఘనవిజయంతో గెలిపించి, కే.సీ.ఆర్ సంక్షేమ పాలనను తిరిగి తీసుకురావాలని ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. కే.సీ.ఆర్ దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం, సంక్షేమంపై చూపిన కట్టుబాటు గురించి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దరిశెట్టి రాజేశ్, బిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఫహీం, తాజా మాజీ సర్పంచులు భాస్కర్ రెడ్డి, వనతడుపుల అంజయ్య తదితర పట్టణ, మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జీవాలే జీవనధారంగా బ్రతుకుతున్న గొర్రెల కాపారులకు

# వారి ఆదాయాన్ని పట్టి ఎక్స్రేషియా చెల్లించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మాజీ జడ్పీటీసీ గంట రాములు

### పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట గొర్రెల కాపరులు నిరసన







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట యాదవ, కురుమ, గొర్రెల కాపరుల కుల పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ఘాతంతో గొర్రెల కాపరులు, వారి పశువులు మరణించే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, బాధితులకు సరైన పరిహారం అందించాలని గొర్రెల కాపారుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మాజీ జడ్పీటీసీ గంట రాములు డిమాండ్ చేశారు ఈ సందర్బంగా వారు విలేకరుల తోమాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న పరిహారం చాలా తక్కువగా ఉండడం వల్ల కుటుంబాలు అకాల నష్టాలను భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని పేర్కొన్నారు.జీవాలే జీవనాధారంగా బతుకుతున్న గొర్రెల కాపరులకు వారి ఆదాయాన్నిబట్టి ఎక్స్రేషన్ ప్రకటించాలని కొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు ఎలాగైతే జీవన ప్రమాణాలతో ఇన్సూరెన్స్ ఇస్తున్నాయో అదేవిధంగా గొర్రెల కాపరికి ఆ విధానంలో గుర్తించి పరిహారాన్ని విద్యుత్ శాఖ చెల్లించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని వారు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ప్రధానంగా గత మూడు సంవత్సరాలుగా జూలపల్లి మండల వెంకట్రావుపల్లి గ్రామ యాదవ సంఘం ఎంత పోరాటం చేసిన విద్యుత్ శాఖ స్పందించకపోవడం సోషనీయమని కలెక్టర్ గారు వెంటనే స్పందించి ట్రాన్స్ఫారం ను అక్కనుండి మార్చడమా తొలగించడమా చేయలని లేని పక్షంలో డిసెంబర్ 1వ తారీకు నుండి అదే గ్రామంలో సంఘ భవన ఆవరణలో రోడ్డుమీద రిలే నిరాహార దీక్షలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ సందర్బంగా వారు ప్రభుత్వానికి పలు డిమాండ్ లతో వినతి పత్రం ఇచ్చారువిద్యుత్ ఘాతంతో చనిపోయే గొర్రెల కాపరికి పరిహారం 5 లక్షల నుండి 25 లక్షలకు పెంచాలి.విద్యుత్ ఘాతంతో చనిపోయే గొర్రె/మేకకు 20,000/- పరిహారం ఇవ్వాలి మేకపోతు/పొట్టేలుకు 30,000/- పరిహారం ఇవ్వాలి.విద్యుత్ ఘాత నష్టానికి తక్షణ ఉపశమనంగా 1 లక్ష నుండి 5 లక్షల వరకు వెంటనే చెల్లింపు చేయాలి.జూలపల్లి మండలంలోని వెంకట్రావు పల్లి గ్రామ కమ్యూనిటీ భవనానికి ప్రమాదకరంగా ఉన్న 11 కె.వి ట్రాన్స్ఫార్మర్ను వెంటనే తొలగించాలి అని వారు తమ లేఖ లో పేర్కొన్నారు సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, గొర్రెల కాపరుల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం తరుపున డిమాండ్ చేశారుఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, యాదవ సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తాత సదానందం యాదవ్, దువ్వ సతీష్ యాదవ్ జిల్లా నాయకులు, జికేఎస్ఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి దాడి రవి, బీసీ జేఏసీ కన్వీనర్ సలేంద్ర కొమురయ్య, నర అంజయ్య,బత్తిని లక్ష్మణ్ , కాన్స్టెన్సీ యూత్ అధ్యక్షుడు సాయి, మండల అధ్యక్షుడు బత్తుల లింగం పెద్దకాలవల సొసైటీ అధ్యక్షులు పోట్రాజు, ఆవుల లచ్చయ్య యాదవ్, పర్ష సమ్మయ్యా, నర్రా అంజయ్య , పెగడ శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీనివాస్, కుమార్, కార్తీక్, మంద స్వామి, మేకల భూమన్న, మ్యాదరవేణి లింగయ్య, గట్టయ్య , దాడి లచ్చన్న, కొమ్మ సతీష్, రేశవేన మల్లయ్య , వేల్పుల సందీప్, తువ్వ రాజయ్య ,మల్లెత్తుల ఓదెలు, కొమ్మ గంగయ్య, కొమ్మ రాయమల్లు, కొమ్మ ఐలయ్య, రేషవేణి ఐలయ్య, రేషవేణి వెంకయ్య, కటికారెడ్డి లచ్చయ్య, అట్ల లచ్చయ్య, కొండయ్యా,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ -కేతేశ్వర స్వామి వారి సేవలో రాష్ట ప్రభుత్వ విప్

**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్%ఎశ్రీ% పేర్కొన్నారు. సోమవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుకు నూతన వస్త్రాలు అందజేశారు. అంబారీపేట గ్రామంలో శ్రీ కేతేశ్వర స్వామి కంకాలమ్మ దేవి జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని వెల్లడించారు.



గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు.%ఎ%ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలొ నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని



గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**అంతిమ యాత్రలో పాల్గొన్న విప్**

గంభీర్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూస చిన్న గంగారెడ్డి మరణించిగా వారి భౌతిక కాయానికి విప్ ఆది శ్రీనివాస్ నివాళి అర్పించి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. దులురూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదం సురేష్ ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ పరామర్శించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:/2023/87888



# నేడు టిటిడి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

## ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం

**తిరుమల,నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

-----

# సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

## సంతాపం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్



**అమరావతి,నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.

**సౌదీ ఘటనపై జై శంకర్ దిగ్భ్రాంతి**

: సౌదీ అరేబియాలోని మదీనాలో భారతీయ పౌరులకు జరిగిన ప్రమాదంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు జై శంకర్. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ ఈ ప్రమాదంలో ప్రభావితమైన భారతీయ పౌరులు, కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని జై శంకర్ ప్రార్థించారు.

------------

# ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

## ఇది కేవలం ట్రైలర్ మాత్రమే -పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు

### చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది

**న్యూఢిల్లీ,నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**




పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై జరిపిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. గతేడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక ట్రైలర్ మాత్రమేనని, పొరుగుదేశం మళ్లీ దారి తప్పితే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన 'చాణక్య రక్షణ సదస్సు'లో ఆయన మాట్లాడుతూ, 88 గంటలపాటు సాగించిన 'ఆపరేషన్ సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. 'భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ తిరిగి దారి తప్పితే ఎలా బాధ్యతగా వ్యవహరించాలో గుణపాఠం నేర్పిస్తాం' అని జనరల్ ద్వివేది అన్నారు. ఎప్పుడు ఆపరేషన్ చేపట్టినా దాని నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, త్రివిధ దళాల మధ్య సమన్వయం, సరఫరాలు సక్రమంగా అందేలా చూసుకోవడం, ప్రతి దశలోనూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి చాలా కీలకమైనవిగా 'ఆపరేషన్ సిందూర్' నుంచి గ్రహించినట్టు చెప్పారు. అతి తక్కువ సమయం లోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి దశలోనూ సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అనివార్యమని చెప్పారు. బలగాల మధ్య సమన్వయం చాలా అవసరమని, అందులోనూ యుద్ధాలు ఇవాళ బహుళ మాధ్యమాల్లో జరుగుతున్నాయని అన్నారు. భూమి, ఆకాశం, సైబర్ రంగం, సమాచార యుద్ధం... వెరసి సమగ్ర యుద్ధం అవుతోందన్నారు. ఆర్మీ మాత్రమే యుద్ధం సాగించలేదని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా యుద్ధం సాగించాల్సి ఉంటుందని చెప్పారు. ఇవాళ యుద్ధం అంటూ వస్తే ఎన్ని గంటలు జరుగుతుందో చెప్పలేమని, ఆపరేషన్ సిందూర్ 88 గంటలపాటు సాగించామని, వచ్చేసారి నాలుగు నెలలైనా కావచ్చు, నాలుగేళ్లూ పట్టవచ్చని అన్నారు. ఇలాంటప్పుడు యుద్ధానికి సరిపడినన్ని ఆయుధాలు మన వద్ద ఉన్నాయా? అనేది చూసుకోవాలని, లేనిపక్షంలో అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రఘటన అనంతరం భారత్ తీసుకువచ్చిన 'న్యూ నార్మల్' విధానంపై మాట్లాడుతూ, ఒకే సమయంలో చర్చలు, ఉగ్రవాదం కొనసాగలేవని చాలా స్పష్టంగా ఈ విధానంలో చెప్పడం జరిగిందన్నారు. ఒక దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంటే, అది ఇండియాకు ఆందోళన కలిగించే విషయమని, ప్రగతిని ఇండియా కోరుకుంటోందని, అందుకు అవరోధం కలిగించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతియుత ప్రక్రియకు భారత్ సహకరిస్తుందని, అప్పటివరకూ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న వారికి ఒకే రీతిన గుణపాఠం చెబుతుందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై మాట్లాడుతూ, 370వ అధికరణ రద్దు తర్వాత ఉగ్రవాద ఘటనలు తగ్గాయని చెప్పారు.

# రైతులు ఆయిల్ పామ్ పంటల వైపు మొగ్గు చూపాలి



**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలన్నీ దాదాపుగా కోతకు వస్తున్న తరుణంలో రైతులు అధిక ఆదాయనిచ్చే ఆయిల్ పామ్ పంట వైపు మొగ్గు చూపించాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ రైతులను కోరారు. ఆయిల్ ఫామ్ రైతులకు తుఫాను, వడగండ్లు, దొంగలు, అడవి పందులు, కోతులతో భయం లేకుండా నికరాదాయం ఇతర పంటలతో ఎక్కువ సంపాదించవచ్చునని తెలిపారు. సోమవారం వల్లంపల్లి సొసైటీ పరిధిలో వ్యవసాయ కో-ఆపరేటివ్, హార్టికల్చర్ శాఖల అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాధ, మంజుల, వల్లంపల్లి ప్యాక్స్ సెక్రటరీ గోపి, హార్టికల్చర్ అధికారి అనిల్, ఎఫ్ పీవో వల్లంపల్లి సెక్రటరీ మధు, రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి



**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ గ్రామానికి చెందిన మండల నాయకులు బుస రమేష్ తండ్రి చిన్న గంగారెడ్డి మరణించిన విషయం తెలిసి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి సోమవారం రమేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో వారి వెంట కథలాపూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, మండల మాజీ ఎంపీపీ జవ్వాజి రేవతి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్స్ వర్ధినేని నాగేశ్వర్ రావు, గుండారపు గంగాధర్, గ్రామ మాజీ సర్పంచ్ పోతు సింధూజ రాజశేఖర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, గ్రామ ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, విర్రళ్ల పెల్లి రాజు తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణములో ఇక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలూ భాగస్వామ్యం కానున్నాయి. ప్రతి ప్యాక్స్ పరిధిలో 100 ఎకరాల విస్తీర్ణములో రైతులను గుర్తించి ఆయిల్ పామ్ మొక్కలు నాటించాలి. అందుకు ఉద్యాన, వ్యవసాయ, ఆయిల్ పామ్ కంపనీ సిబ్బంది సహాయం తీసుకోవాలని సూచించారు. వల్లంపల్లి ప్యాక్స్ సీఈఓ గోపి అధ్యక్షతన సోమవారం ఉద్యాన శాఖ, లోహియ ఆయిల్ పామ్ కంపనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉద్యాన విస్తరణ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాకు 3750 ఎకరాల లక్ష్యం కేటాయించబడినదని, ప్రతి మొక్కకు రూ. 193/- మొత్తం ఖర్చు కాగా, రూ. 20/- లకె సబ్సిడీపై అందజేస్తామని, బిందు సేద్యంపై సబ్సిడీ ఇస్తున్నామని, ప్రతి సంవత్సరం ఎకరానికి రూ. 4200/- చొప్పున 04 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తామని తెలిపారు. ప్రస్తుతం టన్ను ధర రూ. 19700/- ఉందని, అన్నీ రకాల పంటలను అంతర పంటలుగా వేసుకోవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటినప్పటినుండి 03 సంవత్సరాల తర్వాత దిగుబడి ప్రారంభమై 30 సం. ల వరకు కొనసాగుతుందని తెలిపారు. బిందు సేద్యం పరికరాలను ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ పై, బీసీ, చిన్న, సన్న కారు రైతులకు 90 శాతం రాయితీపై, ఇతర రైతులకు 80 శాతం రాయితీపై అందచేయబడునని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ మాట్లాడుతూ వరి నుండి రైతులను ప్రత్యామ్నాయ పంట వైపు మళ్లించాలని, దానికి ఆయిల్ పామ్ పంట చాలా అనువైనదని తెలిపారు. ఈ పంట ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చని, దేశ స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుందని తెలిపారు. ప్యాక్స్ పరిధిలో లక్ష్యాన్ని చేరుకొని జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ, హెచ్ ఈవో అనిల్ కుమార్, ఏఈవోలు రాధ, మంజుల, లోహియా కంపనీ శ్రావణ్, డ్రిప్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడిపెల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఎన్నిక ఏకగ్రీవం

## అధ్యక్షుడుగా మ్యాకల కిశోర్, ప్రధాన కార్యదర్శిగా తిరుకోవెల శ్యామ్ సుందర్

**కోరుట్ల, నవంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**





మేడిపల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ మండల నూతన కార్యవర్గ సమావేశం సోమవారం మేడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు మెన్నెని చంద్రప్రకాష్ రావు (వేణు (ఈనాడు ), బండ్ల కిషన్ (నమస్తే తెలంగాణ), ఎండి అఖిల్ (ఆంధ్రజ్యోతి) ల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా మ్యాకల కిషోర్ కుమార్ (జలధి), ప్రధాన కార్యదర్శిగా తిరుకోవెల శ్యామ్ సుందర్ (మన తెలంగాణ), ఉపాధ్యక్షులుగా పుప్పాల రామ్ రెడ్డి (సాక్షి ), సహాయ కార్యదర్శి గా మోత్కుల విజయ్ (ఇంద్రప్రభ),కోశాధికారిగా పల్లికొండ గణేష్ (ఆంధ్ర జ్యోతి, భీమారం), కార్యవర్గ సభ్యులుగా గోడీకే సాయి (లేపాక్షి గరుడ), దేవయ్య (పృథ్వీ న్యూస్), రాచర్ల తిరుపతి (ప్రజా దర్బార్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తెలంగాణలో పూర్తి నిర్మాణం కాని కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్లను

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేయాలి

**రాయికల్ పట్టణం, నవంబర్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూమ్ లకు ప్రభుత్వ స్థలం ఉన్న వద్ద డబుల్ బెడ్ రూములు కట్టించారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల డబుల్ బెడ్ రూమ్లు కట్టించారు అందులో కొన్ని గ్రామాలలో పట్టణానాలా లో నిర్మించిన డబల్ బెడ్ రూములను లబ్ధిదారులకు అందజేశారు కొన్ని మిగిలిపోయిన బెడ్ రూమ్ లోకి ఇంతవరకు గోడలు కూలిపోతున్న మధ్యలో ఆగిపోయాయి వాటికి బిల్లు రాక కాంట్రాక్టర్ అసమాద్దాతవాళ్ళ వారికి ఇంక బిల్లు కూడా ఇచ్చేటివి ఉన్నాయి అయినా వాళ్లు పని చేయడం లేదు దీనిపై గత ప్రభుత్వం చర్యలు తీసుకోక లబ్ధిదారులకు ఎలాంటి డబుల్ బెడ్ రూములు ఇంతవరకు అందలేదు ప్రభుత్వం చెప్పింది కానీ ఆచరణలో మాత్రం శూన్యం ఎక్కడ చూసినా పూర్తి డబల్ బెడ్ రూములు కాక సరైన సౌకర్యలు లేక అలాగే పనులు కాకా మిగిలిపోయినయి ఇది ప్రభుత్వం తప్పిదము లేక కాంట్రాక్టర్ తప్పిదామా మరి ఎందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదు దాని వెనుక ప్రభుత్వ అధికారుల తప్ప లేక ఆ నిర్మాణ గృహ నిర్మాణశాఖ మంత్రి తప్ప ఎందుకు మరి అని ప్రజలు ప్రశ్నించేరోజు వచ్చింది

జగిత్యాల జిల్లా రాయికల్లో పిల్లర్లు పోసి మధ్యలోనే ఆపేశారు ప్రభుత్వాలు ఎలా ఉన్నా ప్రజల సౌకర్యం చూడాలి గతంలో 2009లో 100 ఎకరాల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కక్కరికి 100 చదరపుగజాలు అందులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



చేశారు కానీ ఆసమయంలో మాజీ మంత్రిగా ఉన్న జీవన్ రెడ్డి అట్టి నిర్మాణాలు ఎలా ఉన్నాయో చూడలేక మధ్యలోనే ఆగిపోయాయి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత 243 కోట్లతో నూకలమర్రిలో 4500 డబుల్ బెడ్ రూములు శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్ అప్పచెప్పిన ప్రభుత్వం చెప్పినా డబల్ బెడ్ రూములు ఇంతవరకు కాలేవు కేవలం 1600 ఇల్లు మాత్రం పూర్తి అయినట్టు మిగతా ఇండ్లు పూర్తికాలేవని అదిగాక 35 కోట్లు, 20 కోట్లు, రెండు మర్లు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిదులు ఇచ్చారు కాంట్రాక్టర్ అలసత్వం వల్ల పనులు పూర్తి కావడం లేదు 10 వార్డులలో నూకలమర్రిలో డబల్ బెడ్ రూమ్లు పూర్తి అయితే అక్కడ 20, 000 జనాభా వరకు నివసించవచ్చు ఈ పథకాలు పూర్తి అయితే కాంగ్రెస్ ప్రభుత్వంకు మంచిగా ఒక ఏటీఎం గా మరవచ్చు కాంగ్రెస్ శాసనసభ్యునికి కైనా అక్కడ పదివేల ఓట్ల వరకు రావచ్చు ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం ప్రత్యేక చర్య తీసుకుని అధికారులతో సమావేశలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని కోట్ల రూపాయల డబుల్ బెడ్ రూములు పూర్తిస్థాయిలో నిర్మించినట్లయితే దాని వల్ల జగిత్యాల నుండి వలస పోకుండా పేదలైన లబ్ధిదారులకు అందజేయవచ్చు రాష్ట్రంలో ఎక్కడైనా భూమి మాత్రం దొరకడం లేదు జనాభా పెరుగుతుంది భూమి మాత్రం పెరుగుతలేదు ఇప్పుడు కట్టుతున్న ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టుకోవాలని నిబంధన ఉన్న కొంత మంది లబ్ధిదారులు ఇష్టనురీతిగా కట్టుకున్న డబ్బులు మాత్రం వస్తున్నాయని సంతోషంగా ఉన్నారు అందుకే డబుల్ బెడ్ రూమ్లలో అవి పూర్తిచేసే పేద ప్రజలకు ఇస్తే ఆఖ్యాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుంది కానీ ఆ డబుల్ బెడ్ రూముల విషయాల్లో తప్పనిసరిగా మంత్రివర్గంలో చర్చించి ప్రభుత్వ అధికారులతో సమాలోచనలు చేసి డబుల్ బెడ్ రూములను నిర్మించి పేద ప్రజలకు అందిచలని ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో పేద ప్రజలను కాపాడాలి అప్పటిమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్లా పేరు మార్చి "ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్లుగా ఏర్పాటు చేయాలి" లేక "రేవంత్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్లుగా "మార్చినా పేదలకు సొంత ఇ%శీ%టి కల నెరవేరుద్దని ప్రజల అవసరాలు తీర్చినవాడైతాడని పేద ప్రజలు మీ మీద పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని పేద లబ్ధిదారులకు ఇచ్చి ప్రజలను కాపాడాలి.

# స్థానిక ఎన్నికల్లో యాదవుల సత్తా చాటాలి

**- అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్**

**- యాదవ మహాసభ పెగడపల్లి మండల కార్యవర్గ నియామకం**

**జగిత్యాల, నవంబర్ 17 రిపబ్లిక్ న్యూస్:-**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు సంఘటితంగా తమ సత్తా చాటాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల కార్యవర్గ నియామక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ లతోపాటు, జనరల్ స్థానాల్లో కూడా యాదవులు పోటీ చేసి గ్రామాల్లోని మిగతా బడుగు బలహీన వర్గాల వారిని కలుపుకొని, యాదవులంతా సమిష్టిగా కృషిచేసి అత్యధిక



స్థానాలు కైవసం చేసుకోవాలని సూచించారు. అనంతరం పెగడపల్లి మండల శాఖ కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా నియమిస్తూ తీర్మానించారు. మండల శాఖ అధ్యక్షుడిగా గంగుల కొమురెల్లి యాదవ్, గౌరవ అధ్యక్షులు గా పలుమారు విజయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బల్కం కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా నెత్తట్ల రాజేశం యాదవ్, మారం కొమురయ్య యాదవ్, సాయన వేణి కనకయ్య యాదవ్, తొట్ల వీరేశం యాదవ్ లు, కార్యదర్శులు గా దండవేణి మల్లేష్ యాదవ్ , వీరవేణి గంగాధర్ యాదవ్ లు, అధికార ప్రతినిధిగా పాశం తిరుపతి యాదవ్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లు బినవేని ముఖేష్ యాదవ్, ఎలుక భగవాన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్,జిల్లా యూత్ అధ్యక్షులు రేబ్బటి శేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కుంభ మహేష్ యాదవ్ లతోపాటు మండలంలోని ఆయా గ్రామాల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.